## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰہُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
Weekly BADAR Qadian Telugu

సంపుటి 4
సంచిక 50
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**12 డిసంబర్ 2019, 14 రబీఉస్సాని 1441, హి.ఖ, 12 ఫతహ్ 1398, హి.శ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

فَبِمَا رَحۡمَۃٍ مِّنَ اللّٰہِ لِنۡتَ لَہُمۡ ۚ وَلَوۡ کُنۡتَ فَظًّا غَلِیۡظَ الۡقَلۡبِ لَانۡفَضُّوۡا مِنۡ حَوۡلِکَ ۪ فَاعۡفُ عَنۡہُمۡ وَاسۡتَغۡفِرۡ لَہُمۡ وَشَاوِرۡہُمۡ فِی الۡاَمۡرِ ۚ (آل عمران:160)

అల్లాహ్ విశేషానుగ్రహము వలన నీవు వారి పట్ల కనికరము చూపుచున్నావు. నీవు మొరటుగా, కఠినముగా ప్రవర్తించి యుండినచో వారునీ చుట్టు యుండక దూరముగా పోయేవారు. కనుక వారిని క్షమించుము. వారికి క్షమాభిక్ష పెట్టుమని ప్రార్థించుము. విశేషాంశములలో వారిని సంప్రదించుము. (ఆలే ఇమ్రాన్: 160)

వాస్తవాలతో, ఆధారలతో సమ్మేళనం చేసిన ఈ సంపూర్ణ గ్రంధము నుండి అల్లాహ్ అనుగ్రహం, కరుణలతో ఈ దాసుడే మసీహ్ మౌవూద్ అని కేవలం సాక్షాధారలతో నిరూపించడమే కాకుండ ఇస్లాం సజీవమైన, మరియు స్వచ్ఛమైన ధర్మమని కూడ నిరూపించడం జరిగినది. దేవుడు ఒక వ్యక్తికి తానే స్వయంగా తన దివ్యదృష్టిని ప్రసాధించి, తానే స్వయంగా అతనికి మార్గదర్శనం చేస్తు, అతనికి తన సంభాషణలతో సత్కరించుచు, అతని సత్యత కొరకు వేల నిదర్శనములను చూపించినప్పుడు కేవలం వ్యతిరేకుల అభాండాలకు భయపడి తేజోవంతమైన సత్యనిదర్శనం నుండి ఆ వ్యక్తి తన ముఖం చాటుచేసుకోగలడని వ్యతిరేకులు ఎలా భావించుచున్నారు. **( హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం )**

గుర్తుంచుకొవలసిన విషయం ఏమనగా: వాస్తవాలతో, ఆధారలతో సమ్మేళనం చేసిన ఈ సంపూర్ణ గ్రంధము నుండి అల్లాహ్ అనుగ్రహం, కరుణలతో ఈ దాసుడే మసీహ్ మౌవూద్ అని కేవలం సాక్షాధారలతో నిరూపించడమే కాకుండ ఇస్లాం సజీవమైన, మరియు స్వచ్ఛమైన ధర్మమని కూడ నిరూపించడం జరిగినది. బ్రాహ్మనుల వలే, ఆర్యులవలే మేము కూడ భగవంతుడు ఒక్కడే అని విశ్వాసించుతామని ప్రతిజాతి వారు తమనోటి వెంట సాక్షం ఇచ్చినప్పటికి ఆరాధ్యవాగ్దాతలు మాత్రం పురాణములలో అణువణువును దైవత్వంలో భాగమని, ఇదే సృష్టి ఆదినుండి కొనసాగుచున్నదనే సాంప్రధాయమును కల్గి యుండిరి. అయినప్పటికి ఈ జాతులన్ని దేవుని ఉనికిపై విశ్వాసభరితమైన నిదర్శనమును చూపించలేవు. అంతేగాకా దేవుని దైవత్వంపై వీరికి మనస్పూర్తిగా నమ్మకం లేదు. *అందువలనే మేము కూడ భగవంతుడు ఒక్కడే అని విశ్వాసించుతాము అని వారు అను నది కేవలం ఒక ప్రకటణ మాత్రమే. కావున వారి ఈ ప్రకటణలు స్వచ్ఛమైన ఆరాధనల స్థితిని వారి హృదయాలలో ఏర్పర్చలేవు. ఇలాంటి వారు దేవుడు ఒక్కడే అని విశ్వసించడం ఏమోగాని వాస్తవానికి వారికి దేవుని పైనే ఖచ్చితమైన విశ్వాసం ఉండదు. పైగా వారి హృదయాలు అంధాకారంతో నిండి యున్నవి.

గుర్తుంచుకొవలసిన మరో విషయం ఏమిటనగా : దేవుడు ఎప్పటి వరకైతే తనంతట తానే తన నిదర్శనములతో గుర్తింపబడడో, అప్పటివరకు మానవుడు తన శక్తి సామార్ధ్యములతో సర్వాంతర్యామి అయిన ఆ దైవంను కనుగొనలేడు. అదే విధముగా ఎప్పటివరకైతే దేవుడు తన స్వచ్ఛమైన అనుబంధపు హస్తమును మనకు అందించడో అప్పటి వరకు మనము అతనితో స్వచ్ఛమైన అనుబంధమును ఏర్పర్చుకోలేము. మరియు ఎప్పటివరకైతే అధ్వితీయుడైన దైవం నుండి ఒక తేజస్సు మన హృదయంలో ప్రవేశించదో అప్పటివరకు మన మదిలో గల అపవిత్రత దూరం కాజాలదు. కేవలం ఖుర్ఆన్ మజీద్‌ను అనుసరించడం వలనే ఆ అనుబంధము లభించునని నేను ప్రత్యక్ష సాక్షమును ప్రవేశ పెట్టుచున్నాను కావున వీక్షించుము. నేడు మరే ఇతర దైవ గ్రంధాలలో మనకు ఈ జీవనజ్యోతి లభించదు. ఆకాశం క్రింద స్వచ్ఛమైన ఇష్టసఖుని రూపంను చూపించు గ్రంధము ఇది ఒక్కటే. అనగా పవిత్ర ఖుర్ఆన్.

నాజాతి ప్రజలు నాపై ఎన్ని విధాల అభాండాలు వేసినను నేను ఆ అభాండాలను పట్టించుకోను. ఒకవేళ నేను వాటికి భయపడి ఋజుమార్గంను వీడినచో అది చాలా దుర్మార్గమగును. దేవుడు ఒక వ్యక్తికి తానే స్వయంగా తన దివ్యదృష్టిని ప్రసాధించి, తానే స్వయంగా అతనికి మార్గదర్శనం చేస్తు, అతనికి తన సంభాషణలతో సత్కరించుచు, అతని సత్యత కొరకు వేల నిదర్శనములను చూపించినప్పుడు కేవలం వ్యతిరేకుల అభాండాలకు భయపడి తేజోవంతమైన సత్యనిదర్శనం నుండి ఆ వ్యక్తి తన ముఖం చాటు చేసుకోగలడని వ్యతిరేకులు ఎలా భావించుచున్నారు. అంతేగాకుండ వ్యతిరేకులు అంతర్గతంగా, బహిర్గతంగా నా లోపాలను అన్వేషించుచున్నప్పటికి నాకు ఎలాంటి అభ్యంతరము లేదు. ఎందుకనగా వారి అన్వేషణలో కూడ నా మహత్యమే బహిర్గతమగును. ఒకవేళ నాలో అనేక లోపాలు ఉన్నచో, అంతేగాక వారు నాగూర్చి ప్రకటించినట్లుగా నేను చేసిన వాగ్దానంను నెరవేర్చని వానిని, అసత్యడుని, మోసగాడిని, ఇతరుల ఆస్థిని కొట్టేసేవాడిని, అన్యాయంగా ఆర్జించేవాడినే, జాతిని చీల్చెవాడిని, అల్లకల్లోల స్థితిని సృష్ఠించే వాడిని, పాపిని, దురాచారిని, దేవునిపై విశ్వాసం లేని వాడిని, మంచివారి, మేలు కోరువారిపట్ల అసభ్య పధజాలం ఉపయోగించే వాడినే అయినచో, అంతేగాక నా వ్యక్తిత్వంలో చెడు, పోకిరితనం, తుచ్ఛకోరికలు ఉండి నేను కేవలం ప్రపంచమును మోసం చేయుటకే ఈ దుఖానంను కొనసాగించుచున్నచో, నవూజుబిల్లాహ్ మరల వారు నాగూర్చి తెల్పినట్లుగా నాకు దేవునిపై నమ్మకం లేనిచో, మరియు నాలో ప్రపంచములో గల చెడులన్ని ఉన్నచో, ఇలా అన్ని రకాలు దుష్కత్వంలు నాలో ఉన్నప్పుడు, ఇతరులపై నేను దౌర్జన్యం చేయుచున్నప్పుడు, అనేకుల సంపాధనను నేను తినుచున్నప్పుడు, దేవదూతల గుణం కల్గిన వారిని నేను అసభ్య పధజాలంతో గుర్తుచేసుకొనుచున్నచో, అందరికన్న ఎక్కువ మోసగాడిని నేనే అయినచో, చెడ్డవాడిని, దుర్మార్గున్ని, అసత్యకోరుడని నేనే అయినచో మరి దేవదూతల లక్షణం కల్గిన మీరు నాతో సత్య, అసత్య పోటిలలో పాల్గొనప్పుడు వ్యతిరేకులు ఓడిపోవుటలో గల రహస్యం ఏమిటో? నా నాశనం కొరకు ప్రార్ధనలు చేసిన మీరు ఎందుకు నాశనం అగుచున్నారు? నాపై అనేక కేసులు పెట్టినకూడ నేను వాటన్నింటిలో విజయం సాధించగా మరి ఆ కేసులలో మీరెందుకు ఓడిపోవుచున్నారు? కావున పై విషయాలకు సంబంధించిన కొన్ని నిదర్శనాలను ఈ గ్రంధములోనే పరిశీలించుము. వాస్తవానికి ఇలాంటి పోటిలు జరిగినప్పుడు నేనే నాశనం కావలసినది, నాపైనే పిడుగు పడవలసినది, అంతేగాక నేరస్థుడు ఎప్పటికి దైవం శత్రువు కావున అసలు పోటికియే నేను రాకుండ ఉండవలసినది. కావున మరొక్కసారి అలోచించండి ఈ భిన్న ఫలితాలు ఎందుకు వస్తున్నాయి?. మరి నాకు పోటిగా నిలిచిన పుణ్యాత్ములు ఎందుకు నాశనం అగుచున్నారు?, ప్రతి పోటిలో అల్లాహ్ తాలా నాకే ఎందుకు విజయాన్ని చేకూరుస్తున్నాడు? క్షుణ్ణంగా పరిశీలించినచో వీటి ద్వార నా మహత్యము నిరూపించబడడం లేదా? మొత్తంనకు ఏ చెడులనైతే నావైపు సూచించడం జరిగినదో ఆ చెడులే నా మహత్యమునకు నిదర్శనములుగా నిలిచినందులకు ఇది నిజంగా కృతజ్ఞతలు తెలుపుకునే సమయం, సందర్భమే. (అనుబంధము) క్రైస్తవుల చర్చ ఇచట అవసరం లేదు. ఎందుకనగా వారి దేవుడు వారు తయారు చేయుచున్న ఆట బొమ్మలవలే, ఇతర యంత్రాల వలే వారి ద్వార స్వయంగా కనుగొనబడినవాడు. అతడి ఉనికిని గూర్చి ఏ పుటలలో కూడ ఏమి లభించదు. అంతేగాక అతనివైపు నుండి నేనున్నాననే వినికిడి కూడ రావడం లేదు. పైగా ఇతర అవతారులు చూపించినట్లుగానైన ఏ ఒక్క దైవకార్యం కూడ అతని ద్వార బహిర్గతం కావడం లేదు. ఒక కోడి మాంసంను వేయించి ఒక రోగికి తినిపించినచో కనీసం అతనికి వెంటనే బలహీనత దూరమై శక్తిఅయిన వస్తుంది కాని అతని త్యాగం కనీసం ఆ కోడి చూపిన ప్రభావమంతయు చూపడం లేదు. కోడిత్యాగం చూపే ప్రభావం కూడ చూపని అతని త్యాగంను తలచుకుంటే చాలా జాలివేస్తుంది.

### 126వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 126వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

అహ్మదియ్య ముస్లింలు ఫిబ్రవరి 20వ తేదిని ముస్లెహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది. ఆ భవిష్యవాణిలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి ఒక కుమారుడు జన్మించుననే సందేశము గలదు. వారు ఇస్లాం ధర్మసేవకులు, వారు ఇన్ని సంవత్సరములు జీవించును అను అనేక లక్షణాలను గూర్చి అందులో పేర్కొనడం జరిగినది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ భవిష్యవాణి ప్రాధాన్యతను తెలుపుచు ఇలా ప్రస్థావించిరి. " దీనిని కేవలం ఒక భవిష్యవాణిగా మాత్రమే పరిగణించకుము. వాస్తవానికి అల్లాహ్ తాలా మన ప్రియతమ నాయకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఘనతను, నిదర్శనమును ఈ అద్భుతమైన ఆకాశ చిహ్నము ద్వారా ప్రంపచముపై బహిర్గతమొనర్చెను. నిజమునకు ఈ చిహ్నము ఒక నిర్జీవున్ని సజీవునిగా మార్చుటకన్నా ఎన్నో రేట్లు ఉన్నతమైనది, ఘనమైనది, పరిపూర్ణమైనది. ఎందుకనగా ఒక నిర్జీవున్ని సజీవునిగా మార్చుటకు కేవలం అల్లాహ్ తాలా సన్నిదిలో దు:ఆ చేసి ఒక ఆత్మను తిరిగి రప్పించడం ద్వారా అది సాధ్యమగును.ఈ నిదర్శనము పై అభ్యంతరం వ్యక్త పర్చువారికి వారి అభ్యంతరములను దూరం చేయటకు ఆధారములు చాలా గలవు. కాని ఇచట అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గారి ఉపకారం, శుభముల వలన ఈ దాసుని దు:ఆ స్వీకరించి అంతర్గత, బహిర్గతమైన శుభములను భూమండంల మంతయు వ్యాపింపజేయు అత్యంత శుభప్రదమైన ఆత్మను పంపించుటకు వాగ్దానం చేసెను. కావున ఈ చిహ్నము చూడడానికి నిర్జీవున్ని సజీవునిగా మార్చునట్లు కనిపించిన కూడ దీనిని ప్రత్యేక దృష్టితో చూసినచో ఒక విగతను జీవితున్ని చేయుటకన్న ఎన్నో రేట్లు అధికమైనదిగా కనిపించును. దు:ఆ ద్వారా మరణించిన వారి ఆత్మను తిరిగి తీసుకరావచ్చును. అదే విధముగా ఇచట కూడ దు:ఆ చేసి ఒక ఆత్మను కోరడమైనది, కాని ఈ ఆత్మకు మరియు ఆ ఆత్మకు లక్షలలో వ్యత్యాసం గలదు.

(మజ్ముఆ ఇష్తిహారాత్ (ప్రకటణల సమూహము) సంపుటి1, పుట 114-115, ప్రకటణ: 22 మార్చి 1886)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ భవిష్యవాణి చాలా అద్భుతంగా పూర్తి గావడంను వారి సన్నిహితులతో పాటు ఇతరులు కూడ వీక్షించడం జరిగినది. హజ్రత్ మిర్జా బషీరొద్దిన్ మహమూద్ అహ్మద్ రజి అల్లాహ్ తాలా అనుహు గారే ఈ భవిష్యవాణికి నిదర్శనమని సమయం కూడ సాక్షమిచ్చినది. అంతేగాక ఈ భవిష్యవాణి రెండవ ఖలీఫా గారిని గూర్చియేనని జమాఅత్ సభ్యులు మరియు పండితులందరు విశ్వసించిరి. కాని ఈ భవిష్యవాణి తన గూర్చియేనని, ఈ భవిష్యవానికి నిదర్శనము కూడ తానేనని జమాఅత్ రెండవ ఖలీఫా గారు ప్రత్యక్షంగ గాని, పరోక్షంగ గాని ఏ రోజున భావించలేదు, ప్రకటించలేదు. చివరికి వారు ఖలీఫాగా 30 సంవత్సరములు భాధ్యతలు కొనసాగించిన తదుపరి 1944వ సంవత్సరములో తానే ముస్లిహ్ మౌవూద్ నని ప్రకటించుకొనిరి.

నేను ఈ రోజు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) గారి రెండు జుమా ప్రసంగాల నుండి క్లుప్తంగా ఈ భవిష్యవాణిని గూర్చి వారి మాటలలోనే వివరించెదను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ( ర.అ) జనవరి 28, 1944వ సంవత్సరము నాటి జుమా ప్రసంగములో ఈ విధముగా తెల్పిరి: "నేను ఈ రోజు నా మనస్సు అంగీకరించని విషయమును మీ ముందు తెలుపదలుచుకున్నాను. ఎందుకనగా కొన్ని ప్రవక్తుత్వాలు మరియు దైవ పరంపరాలు నేను తెల్పె విషయానికి అనుబంధమై ఉన్నందు వలన నా మనస్సు అంగీకరించకున్నను నేను చెప్పవలసి వస్తున్నది." ఆ తరువాత రెండవ ఖలీఫా గారు తాను వీక్షించిన ఒక సుదీర్ఘ స్వప్నంను గూర్చి తెలుపుచు, ఆ స్వప్నం యొక్క అర్ధంను వివరిస్తు ఇలా తెల్పిరి: "ముస్లెహ్ మౌవూద్‌ను గూర్చిన భవిష్యవాణిని అల్లాహ్ తాలా నా అస్థిత్వంతోనే ముడివేసి ఉంచిరి" ఈ ప్రకటణకు పూర్వం రెండవ ఖలీఫా గారు ఏనాడు ఈ విధముగా బహిరంగ ప్రకటణ చేసుకోలేదు. మరల వారు (ర.అ) ఇలా తెల్పిరి: " ఈ భవిష్యవాణిని గూర్చి మీ అభిప్రాయం ఏమిటని జనులలో అనేకులు, అనేక పర్యాయములు నన్ను అడిగి తెలుసుకొనుటకు ప్రయత్నించిరి. కాని నామనస్సు నన్ను మోసం చేస్తుదనే భయం, మరియు సంధర్భానికి భిన్నంగా నాలో నాగూర్చి ఆలోచనలు కల్గుననే భయం వలన నేను ఏనాడు కూడ వాస్తవానికి ఆ భవిష్యవాణిని శ్రద్దతో చదువుటకు ప్రయత్నించలేదు."

కావున చూడండి ఏవరైతే అర్హులో వారే ఇన్ని జాగ్రతలు తీసుకొనుచున్నారు, కాని కొందరు మేదస్సు పని చేయని వారు మాత్రం ఏలాంటి నిదర్శనములు లేకున్నను ప్రకటనలు చేసుకొందురు. వారి చేష్టలను గమనంచినచో వారిని పిచ్చివారని కాకుండ మరేమనగలము. మొత్తమునకు ఈ భవిష్యవాణి వలన తమలో కల్గిన గుబులు మరియు మోహమాటంను గూర్చి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరొక చోట ఇలా తెల్పిరి: " ఒకసారి (జమాఅత్ అహ్మదియ్య) ప్రథమ ఖలీఫా (హజ్రత్ మౌలాన హకీం నూరోద్దిన్ బెర్విహ్ (ర.అ) )గారు నీ జననం గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నాకు వ్రాసిన లేఖ ఇది, కావున దీనిని తష్హీజుల్ అజ్హాన్‌లో ప్రచురించుము అని తెల్పుచు ఆ లేఖను నాకు ఇచ్చిరి." హజ్రత్ మస్లీహ్ మౌవూద్ (ర.అ) గారే తష్హీజుల్ అజ్హాన్ సంచికను ప్రారంభించిరి. మరియు వారే ఆ సంచికను ప్రచురించసాగిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.అ) మరల ఇలా తెల్పిరి: " నేను హజ్రత్ ప్రధమ ఖలీఫా గారిపై గల గౌరవంతో ఆ లేఖను తీసుకొని ప్రచురించితిని. కాని ఆ సమయంలో కూడ నేను ఆ లేఖను శ్రద్దగా చదువకుంటిని. ఆ లేఖ ప్రచురించగానే ప్రజలు కూడ ఆ భవిష్యవాణిని గూర్చి అధికంగా చర్చించుకోసాగిరి. అయినను నేను సంయమనంను పాటించుతు ఈ భవిష్యవాణిలో ఏ వ్యక్తిని గూర్చిన సుగుణాలను పేర్కొనబడినవో, వాటిని ఆ వ్యక్తి ముందరకే తీసుకరావలసిన, మరియు ఏ వ్యక్తిని గూర్చి ఈ భవిష్యవాణి గలదో వారే ఈ భవిష్యవాణి నాగూర్చియే నని తెల్పవలసిన అవసరం లేదని వారి చర్చలను కొట్టిపారవేసితిని. ఉదాహారణకు ఒక కాలంలో రైలు ప్రయాణాలు ప్రారంభమగునని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రైలును గూర్చి భవిష్యవాణి చేసిరి. ఈ భవిష్యవాణి అక్షరాల పూర్తి గావించబడినదని విశ్వాసులు నమ్ముదురు. ఎందుకనగా జనులు తమ నేత్రాలతో రైలు ప్రయాణాలను వీక్షించుచున్నారు. అందుకని ఆ రైలు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు నా గూర్చియే భవిష్యవాణి చేసినారు కావున నేటికాలంలో నేనే ఆ భవిష్యవాణికి అర్హూరాలును అని స్వయంగా చెప్పుకోవలసిన అవసరం లేదు. మొత్తమునకు నాగూర్చిగల అనేక భవిష్యవాణులను అనేకులు నాముందు ప్రస్థావించి నేనే ఆ భవిష్యవాణులకు నిదర్శనమునని స్వీకరింపజేయుటకు ప్రయత్నించిరి. అందుకు నేను భవిష్యవాణి తన నిదర్శనమును తానే బహిర్గతం చేయునని ఎల్లప్పుడు వారికి నచ్చజెప్పెవాడిని. ఒకవేళ ఈ భవిష్యవాణి నాగూర్చియే అయినచో నేనే ఆ భవిష్యవాణికి నిదర్శనమని కాలమే చెబుతుంది. ఒకవేళ నేను ఆ భవిష్యవాణికి నిదర్శనం కానిచో నాకు వ్యతిరేకంగా కాలమే సాక్ష్యం ఇస్తుంది. ఈ రెండు విధానాలలో ఏ విధానం గూర్చి కూడ నేను ముందుగా మాట్లాడవలసిన అవసరం లేదు. ఒకవేళ ఆ భవిష్యవాణికి నేను నిదర్శుడిని కాని యెడల దానిని గూర్చి మాట్లాడి నేను ఎందుకు తప్పుచేయాలి, ఒకవేళ నాగుర్చియే అయినచో దానిని గూర్చి తొందరపడి మాట్లాడవలసిన అవసరం ఏమున్నది. అల్లాహ్ తాలాయే స్వయంగా ఆ వాస్తవాన్ని బహిర్గతము చేయును. దైవవాణిలో తెల్పినట్లు "వచ్చేవారు వీరేనా లేక మేము మరొకరి రాక కొరకు నిరీక్షించమా"( అవి దైవవాణి వాక్యములు.) అని ప్రపంచము దీనిపై ఎన్నో సార్లు ప్రశ్నించెను. తుదకు ఒక సుదీర్ఘ కాలము గడిచినది. ఈ సుదీర్ఘ కాలము గురించి కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) కు భవిష్యవాణీలు గలవు. ఉదా।। హజ్రత్ యాకూబ్ (అ) గురించి హజ్రత్ యూసుఫ్ (అ) సోదరులు ఇట్లనిరి: నీవు ఇలాగే యూసుఫ్ గురించి మాట్లాడెదవు. (యాకూబ్ (అ) తో ఇట్లనిరి) తుదకు నీవు మరణమునకు చేరువగుదువు లేదా మరణింతువు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఈ దైవవాణి కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు అందెను. యూసుఫ్ (అ.స) సువాసన నాకు వచ్చుచున్నదని వారికి మరో దైవవాణి అందెను. వారు ఒక పద్యములో కూడ దీనిని గూర్చి ప్రస్తావించిరి. ఒక సుదీర్ఘ కాలము తరువాత దైవ అభీష్టము మేరకు ఇది బహిర్గతమగునని ఈ భవిష్యవాణి తెలుపుచున్నది. ఎందుకనగా హజ్రత్ యూసుఫ్ (అ.స) కూడ ఒక సుదీర్ఘ కాలము తరువాత తమ తండ్రితో కలిసిరి. ఆ విధముగా ఈ భవిష్యవాణి పూర్తి అయ్యెను. ఈ భవిష్యవాణీలు నా గుర్చియేనను విషయం నా మరణము వరకు నాపై బహిర్గతము కాని పరిస్థితులలో కూడ తదుపరి కాలంలో సంభవించు సంఘటనలు నా హస్తమునే, నా కాలమునే పూర్తి కాబడినవని, ఇవి నా గురించియే అని స్వయముగా ఈ భవిష్యవాణీలే సాక్ష్యమించును. కాని అల్లాహ్ తఆలా తన అభీష్టము మేరకు ఈ విషయమును నాపై బహిర్గతమొనర్చెను. అంతేగాకా ముస్లిహ్ మౌవూద్‌ను గుర్చిన భవిష్యవాణీలన్నియు నా గుర్చియేనని నాకు తెలిపెను. (10వ పేజిలో)

# జుమా ప్రసంగము

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా తెలియజేయు విషయమే మనగా, మార్గదర్శకం చేయడం, సన్మార్గంవైపు నడుపించుట, సరైన దిశకు చేర్చునట్టి, జీవితం లక్ష్యమును పొందునట్టి మార్గములో నడిపించుట, ఆ తరువాత ఆ మర్గదర్శకంపై, ఆ సన్మార్గముపై, ఆ దిశానిర్ధేశంపై, దారి తప్పిపోకుండా చూసుకోవడం, అంతిమ ఫలితము ఉత్తమముగా ఉండునట్లు చేయడం వంటివి అల్లాహ్ తాలా అనుగ్రహముపైనే ఆధారపడి యున్నవి. వీటన్నింటిని అల్లాహ్తాలాయే పూర్తి చేయును. మనం కేవలం ఇతరులకు సన్మార్గమును చూపగలము కాని, వారిని తప్పకుండా సన్మార్గములోనే నడిపించగలడం మనకు సాధ్యం కాదు. అందుకే ఈ బాధ్యతను అల్లాహ్ తాలా తనే తీసుకున్నాడు. అల్లాహ్ తాలా వైపు ముందుకు వెళ్ళుటకు ప్రయత్నించు వ్యక్తి ఆ మార్గములో నడుచుటకు ప్రయత్నించును.

సీరాలియోన్‌లోని లోనోసర్ రీజన్ నుండి ఒక ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. క్రొత్తగా బైఅత్ చేసిన ఒక సభ్యులు కుమారా గారున్నారు. తహ్రీకె జదీద్‌ను తెలియజేస్తూ చందాల శుభముల గురించి వారికి వివరించినప్పుడు ఆ క్రొత్త అహ్మదీ చందా ఆమ్‌తో పాటు తహ్రీకె జదీద్ చందా కూడ చెల్లించిరి. వారి వద్ద వున్న కొద్ది పాటి రూపాయలతో తమ కుటుంబము కొరకు ఒక నెలకు సరిపడు బియ్యం కొనుగోలు చేయదలిచిరి. కాని వారు ఆ నగదును వెంటనే తహ్రీకె జదీద్ చందాలో చెల్లించారు.

తహరీకే జదీద్‌ను ప్రారంభిస్తున్నప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) పేదవారి త్యాగాల ప్రామాణికమును తెలుపేవారు. కొందరి వద్ద కోడి గ్రుడ్డు ఉంటే దానిని చందాగా చెల్లించేవారు, కొందరి వద్ద కొన్ని పైసలు ఉండగా వాటిని చందాలో చెల్లించేవారు, ఈ దృశ్యాలు నేడు కూడ మనకు కనిపిస్తున్నాయి. వారు అల్లాహ్ తాలా ఆసక్తిని తమవైపు మళ్ళించుకొనుటకు ఏ విధముగా త్యాగాలు చేయుచున్నారో, లివజ్‌హిల్లాహి ప్రకారం ఏ విధముగా ఖర్చు చేయుచున్నారో మనకు తెలుస్తుంది.

కోలోకు చెందిన సావాడు గారనే ఒక అహ్మదీ గలడు. తహ్రీకే జదీద్ చందాలో ప్రతి మాసం 100 ఫ్రాంక్‌లను చెల్లించేవాడు. వారికి ఒకరు ఒకసారి మూడు మేకలను బహుమానంగా ఇచ్చిరి. అందులో ఒకదానిని వారు తహ్రీకే జదీద్ కోసం అప్పగించిరి. మిగిలిన రెండింటిని వారు తమ వద్దనే ఉంచుకున్నారు. అల్లాహ్ తాలా వారి మేకలలో ఎన్ని శుభాలు కల్గించాడనగా, ఇప్పుడు వారి వద్ద ఒక మేకల మందయే గలదు. కావున వారు ఇప్పుడు ప్రతినెల 100 ఫ్రాంక్‌లకు బదులుగా వెయ్యి ఫ్రాంక్‌లను చందాలుగా చెల్లిస్తున్నారు.

జర్మనీ జమాఅత్‌లోని ఒక మహిళ ఇట్లు వ్రాసిరి. నేను రెండు నెలల గర్భిణిగా వున్నప్పుడు ప్రతి నెల ఒక వంద యూరోల రూ॥లు నేను తహ్రీకె జదీద్‌లో చందా చెల్లిస్తానని చాలా దుఆ చేసి వాగ్దానము చేసితిని. ఏడు నెలలు తృప్తిగా గడిచినవి, ఇబ్బందులు తొలగిపోయినవి. అల్లాహ్ తఆలా కరుణించి కుమారుణ్ణి ప్రసాదించెను. ఇప్పటికి నేను అల్లాహ్ తఆలాతో చేసిన వాగ్దానము ప్రకారము తహ్రీకె జదీద్‌లో ప్రతి నెల ఒక వంద యూరోలు చెల్లిస్తున్నాను.

ప్రపంచలోని ఈ ప్రాంతము ప్రాపంచికంపై పడిపోయింది. దేవుని నుండి దూరమవుచున్నారు. కాని ఇక్కడ మాత్రం అల్లాహ్ తాలా అహ్మదీయులకు తమ అనుగ్రహంతో సత్కరిస్తూ తన ఉనికికి చెందిన నిదర్శనాలను తెల్పుతూ అహ్మదియ్యత్ వాస్తవికత, సత్యతను గూర్చి కూడ వారికి తెలియజేయుచున్నాడు.

అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌నకు త్యాగములు సమర్పించు అనుగ్రహము కలిగించెను. అల్లాహ్ తఆలా సహాయ సహకారాలు లేనిదే ఇటువంటి త్యాగములు సమర్పించుట అసాధ్యము. మనస్సును అల్లాహ్ తాలాయే మార్చును. ప్రపంచములో వివిధ దేశాలలో ఉన్న అహ్మదీయుల హృదయములలో పెద్దలు, పిల్లలు అందరి హృదయాలలో అల్లాహ్ తఆలాయే ఆలోచన కలిపించును. ఇదే విషయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు నిదర్శనమని వివేక వంతులు గుర్తించాలి.

మొదటి పది రాష్ట్రములు. (1) కేరళ, (2) కర్ణాటక్, (3) తమిళనాడు, (4) తెలంగాణ, (5) జమ్ముకశ్మీర్, (6) ఒడిశా, (7) పంజాబ్, (8) బంగాల్, (9) ఢిల్లీ, (10) ఉత్తర ప్రదేశ్. రాజకీయ, ఆర్థిక పరంగా కశ్మీర్ పరిస్థితులు కూడ చాలా ఆందోళనకరంగా వున్నవి. జమాఅతులు ఇక్కడ కూడ చాలా త్యాగములు సమర్పించినవి.

త్యాగము చేయు వీరందరి కుటుంబము, ధనములో అల్లాహ్ తఆలా అనన్య శుభములు కలిగించుగాక!

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 08 నవంబర్ 2019 ( 08 నభువ్వత్ 1398 హి.ష) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతుహు లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

لَيْسَ عَلَيْكَ هُدٰىهُمْ وَلٰكِنَّ اللّٰهَ يَهْدِيْ مَنْ يَّشَآءُ ؕ وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ فَلِاَنْفُسِكُمْ ؕ وَمَا تُنْفِقُوْنَ اِلَّا ابْتِغَآءَ وَجْهِ اللّٰهِ ؕ وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ يُّوَفَّ اِلَيْكُمْ وَاَنْتُمْ لَا تُظْلَمُوْنَ۝

అనువాదం: వారిని సన్మార్గములో నడిపించుట నీ బాధ్యత కాదు. అల్లాహ్ కోరినవారిని సన్మార్గములో నడిపించును. నీవు దైవ మార్గంలో ఉత్తమమైన ధనము ఖర్చుచేయుము. వాస్తవమేమనగా మీరు కేవలం దైవానుగ్రహంను పొందాలనే కోరికతో మీరు ఖర్చు చేయుదురు. కావున దాని ఫలితముగా కూడ మీకు లభించును. మీరు ఖర్చుచేయు ఉత్తతమమైన ధనమును అతడు మీకు మరల తిరిగి ఇచ్చును. అతడు మీపై ఎలాంటి భారంను మోపడు. (బఖ్రహ్: 273).

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఎంతో స్పష్టముగా తెలియజేయు విషయమే మనగా, మార్గదర్శకం చేయడం, సన్మార్గంవైపు నడుపించుట, సరైన దిశకు చేర్చునట్టి, జీవితం లక్ష్యమును పొందునట్టి మార్గములో నడిపించుట, ఆ తరువాత ఆ మర్గదర్శకంపై, ఆ సన్మార్గముపై, ఆ దిశానిర్ధేశంపై, దారి తప్పిపోకుండా చూసుకోవడం, అంతిమ ఫలితము ఉత్తమముగా ఉండునట్లు చేయడం వంటివి అల్లాహ్ తాలా అనుగ్రహముపైనే ఆధారపడి యున్నవి. వీటన్నింటిని అల్లాహ్తాలాయే పూర్తి చేయును. మనం కేవలం ఇతరులకు సన్మార్గమును చూపగలము కాని, వారిని తప్పకుండా సన్మార్గములోనే నడిపించగలడం మనకు సాధ్యం కాదు. అందుకే ఈ బాధ్యతను అల్లాహ్ తాలా తనే తీసుకున్నాడు. అల్లాహ్ తాలా వైపు ముందుకు వెళ్ళుటకు ప్రయత్నించు వ్యక్తి ఆ మార్గములో నడుచుటకు ప్రయత్నించును. దుఆలు కూడ చేయును, అలా చివరికి తన గమ్యస్థానంనకు చేరుకొనును. అందుకే మనం మార్గదర్శనం పొందిన తరువాత ఆ మార్గదర్శనపు మార్గములో అల్లాహ్ తాలా తెల్పినట్టుగా నడుచుకోవడం కోసం ప్రయత్నించాలి. అతని అనుగ్రహాన్ని కూడ పొందుటకు దుఆలు చేసుకోవాలి. అతనితో దుఆలు చేసుకుంటూనే,

అతను చూపిన మార్గంలో నదుచుకుంటూనే అంతిమ ఫలితము కూడ సక్రమముగా ఉండుటకు, మన బలహీనతలు దైవ మార్గం నుండి మనలను దారి తప్పించుకుండా ఉండుటకు మనము క్రమం తప్పకుండా దుఆలు చేసుకోవాలి.

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా తెల్పిన రెండవ విషయమేమనగా, ఉత్తమమైన ధనములో నుండి నీవు దైవ మార్గంలో ఖర్చు చేసినచో అది నీకే ప్రయోజనం చేకూర్చును. అల్లాహ్ తాలా "వమా తున్ఫికూ మిన్ ఖైరిన్ ఫలి అనుఫుసికుం" అని తెలిపెను. అనగా అల్లాహ్ మార్గంలో నీవు ఖర్చు చేయునట్టి ఉత్తమమైన ధనమునకు ప్రతిఫలం నీకు చేరును. అల్లాహ్ తాలా అప్పుగా ఉంచుకోడు. రెట్టింపు చేసి తిరిగి ఇచ్చును. ఒకవేళ ఒక రైతు తన వ్యవసాయ భూమిలో విత్తనాలు చల్లినచో ఎవరైన తెలివి తక్కువాడు, మూర్ఖుడు ఈ రైతు ఎందుకు విత్తనాలన్నింటిని భూమిలో చల్లి వృధా ఎందుకు చేసినాడని ప్రశ్నించునా?. కాని వివేకవంతుడు మాత్రం ఆ భూమిలో చల్లిన విత్తనాలకు కొన్ని వేలు లేదా లక్షల, కోట్ల గింజలు వచ్చునని భావించును. కాని దురదృష్టవశాత్తు ఏదేని ఆపద ఆ పంటకు సంభవించినచో ఎన్ని చేతికి వచ్చునో చెప్పలేము. కాని అల్లాహ్ తాలా మార్గంలో సత్య సంకల్పముతో, శ్రేష్టమైన ధనమును ఖర్చుచేసినచో అందుకు వేల రెట్లు అధికముగా లభించవచ్చును, అభిస్తాయి కూడ. అల్లాహ్ తాలా మార్గములో మేమే ఏ విధముగా ఖర్చు చేసినాము, అల్లాహ్ తాలా మాకు ఏ విధముగా అనుగ్రహించాడు అనే విషయంలో అహ్మదీయులు తమ అనుభవాలను వ్రాస్తుంటారు. కొందరు బలహీన విశ్వాసం గలవారు కూడ ఉంటారు. నూతన అహ్మదీయులు కూడ ఉంటారు. ఈ విషయం ఎంత వరకు సత్యమో అని పరిక్షించుటకు ప్రయత్నించుదురు. అల్లాహ్ తాలా వారి విశ్వాసాలను పటిష్టం చేయడం కోసం వారికి అనుగ్రహిస్తాడు కూడ. కాని అనేకులు అల్లాహ్ తాలా తెల్పిన ఈ విషయాన్ని " వమా తునిఫుఖూ ఇల్లిబ్‌తిఘాహ వజ్‌హిల్లాహి" ని అర్థం చేసుకొని "అనగా వారు ఖర్చు చేయునదంతయు అల్లాహ్ తాలా అనగ్రహమును పొందుటకు మాత్రమే ఖర్చు చేయుదురు" వారు ధార్మిక అవసరాలను పూర్తి చేయుటకు ఖర్చు చేయుదురు. అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకు ఖర్చుచేయుటనే విశ్వాసుల విశిష్టతగా పేర్కొనడం జరిగింది. కావున అల్లాహ్ తలా అనుగ్రహంను పొందుటకు ఖర్చు చేయువారి పరిస్థితిని గూర్చి అల్లాహ్ తాలా ఎరుగును. కావున అల్లాహ్ తాలా అనుగ్రహంను పొందుటకు ఖర్చుచేయువారు అల్లాహ్ తాలా ఏ విధముగా వారికి అనుగ్రహించాడు అనే విషయాన్ని కూడ గ్రహిస్తుంటారు. అల్లాహ్ తాలా వారి త్యాగాలను స్వీకరిస్తూ వారికి తిరిగి ఇచ్చివేయును. ఈ ప్రక్రియ వారి విశ్వాసాన్ని పటిష్టం చేయుటకు కారణమవుతుంది. అందుకే అల్లాహ్ తాలా నేను అప్పు పెట్టను అని తెల్పినాడు. మీరు నా ఆసక్తిని పొందుటకు, మీ శ్రేష్టమైన ధనము నుండి, నేను చెప్పినట్లు ఖర్చు చేసినందున నేను కూడ మీకు వెంటనే తిరిగి ఇచ్చెదను అని తెల్పుచున్నాడు. అందుకు నిబంధన ఏమిటనగా మీరు ఖర్చు చేయు ధనము పవిత్రమైనది కావలెను. కావున ఈ దేశాలలో, అభివృద్ధి చెందిన దేశాలలో నివసించు వారు ప్రత్యేకము గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ధర్మబద్ధముగా సంపాదించిన ధనమును ఖర్చు చేయవలెను. ఎక్కువ సంపాదించుటకై ప్రభుత్వాలను మోసం చేయ కూడదు. స్వయముగా సంపాదించుకుంటూ ప్రభుత్వం నుండి పించనులు తీసుకోకూడదు. ఇలాంటి వారు ప్రభుత్వం నుండి అన్యాయముగా పించనులు తీసుకోవచ్చును. ఒక నాగరికుడిగా ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులను బహుశా చెల్లించకుండా ఉండవచ్చును. ఇలాంటి వారు ఇతరుల హక్కులను కూడ హరించి వేస్తుంటారు. దేశ అభివృద్ధి కారణమైన ఆర్థిక సేకరణకు ఆటంకముగా నిలుచెదరు. అన్నింటిని మించి తప్పుడు పత్రాలను సమర్పించి అబద్ధము ఆడుటకు అలవాటు పడుతుంటారు. ఇలాంటి నడవడికలన్ని తప్పుడు నడవడికలే, పాపమునకు గురి చేయును. పవిత్రమైన ధన సంపాదన ఆలోచనల నుండి దూరం చేయును.

మరల అక్రమ మార్గాలలో సంపాదించునట్టి ధనము కూడ పవిత్రమైన ధన పరిధిలోకి చేరదు. ఏ ఏ పనులను చేయకూడదని అల్లాహ్ తాలా స్పష్టముగా తెల్పినాడో ఆయా పనులు చేసి సమకూర్చుకున్న ధనము కూడ పవిత్ర ధన పరిధిలోకి రాదు. కావున నా శ్రద్ధను కోరుకుంటూ పవిత్రమైన ధనము నుండి మీరు ఖర్చు చేయునట్టి ధనమును నేను కేవలం స్వీకరించడమే గాకుండా "యువప్ప ఇలైకుం" అనగా పూర్తిగా తిరిగి ఇచ్చివేయుదును అని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. వివిధ మార్గాల ద్వారా తిరిగి ఇచ్చివేయును. అల్లాహ్ తాలా ఎవరిపై ఎన్నడు దౌర్జన్యము చేయడు. ఈ మానవుడే వివిధ చేష్టలు చేసి, తప్పుడు మార్గాలను ఎంచుకొని అల్లాహ్ తాలా ఆదేశాలను విస్మరిస్తూ, తనపై తానే దౌర్జన్యము చేసుకొనును. చివరికి నష్టాన్ని చవి చూచును. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకు అల్లాహ్ తాలా ఈ వ్యవహారమును, ప్రతిఫలములను గూర్చి అనుభవం కల్గిన వారిలో కొన్ని వేల మంది లక్షల మంది గలరు. వాటిలో కొన్ని ఉదాహరణలు నేను మీ ముందు ప్రస్తావించెదను. ఈ త్యాగాల స్ఫూర్తిని మనం హజ్రత్ మసీహ్‌మౌఊద్ అలైహిస్సలాం గారి కాలం నుండి చూస్తూనే ఉన్నాము. అప్పటి సంఘటనలను చదువుతూనే ఉన్నాము.నేడు కూడ మనకు కనిపిస్తున్నాయి. ఇవి పురాతన కాలపు సంఘటనలు కావు. క్లిష్ట పరిస్థితులలో ఉండి కూడ అల్లాహ్ ప్రీతిని కోరుచు, అల్లాహ్ కొరకు మాత్రమే అహ్మదీయులు ఏ విధముగా త్యాగాలు చేస్తున్నారు అనే విషయాన్ని మనం చూస్తూనేఉన్నాము. నేటి జుమా ప్రసంగంలో తహ్రీకే జదీద్‌ను గూర్చి నూతన సంవత్సరపు ప్రకటణ చేయుదును.ఈ సందర్భముగా నేను కొన్ని సంఘటనలను మీ ముందు ప్రస్తావించెదను.

సీరాలియోన్‌లోని లోనోసర్ రీజన్ నుండి ఒక ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. క్రొత్తగా బైఅత్ చేసిన ఒక సభ్యులు కుమారా గారున్నారు. తహ్రీకే జదీద్‌ను తెలియజేస్తూ చందాల శుభముల గురించి వారికి వివరించినప్పుడు ఆ క్రొత్త అహ్మదీ చందా ఆమ్‌తో పాటు తహ్రీకె జదీద్ చందా కూడ చెల్లించిరి. వారి వద్ద వున్న కొద్ది పాటి రూపాయలతో తమ కుటుంబము కొరకు ఒక నెలకు సరిపడు బియ్యం కొనుగోలు చేయదలిచిరి. కాని వారు ఆ నగదును వెంటనే తహ్రీకె జదీద్ చందాలో చెల్లించారు. మరల ఇట్లనిరి. కొన్ని రోజుల గడిచిన తర్వాత ఆ నూతన అహ్మదీయుడు మరల వచ్చి " నేను తహ్రీకె జదీద్ చందా చెల్లించిన మరుసటి రోజు నా కంపెనీ యాజమాన్యం నన్ను పిలిచి " మేము నిన్ను మరొక విభాగామునకు పదోన్నతిపై మార్చుతున్నాము అని తెల్పిరి." ఆ క్రొత్త విభాగములో వేతనము రెట్టింపైనది. ఇంకా ఇతర ప్రయోజనాలు కూడ వున్నాయి. చందా వలన కలిగే శుభములను గూర్చి మీరు చెప్పినట్లుగానే అల్లాహ్ తాలా అనుగ్రహము వలన నేను విన్నట్లుగా ఆయా శుభములను నేను స్వయంగా తిలకించాను. కావున ఇక ముందు నేను ప్రతి నెల చందా ఆమ్‌తో పాటు తహ్రీకె జదీద్ చందా కూడ చెల్లింతును" అని తెలిపెను.

సీరాలియోన్‌లోని రీజన్ పోర్ట్‌లోకో ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. ఒక ఘటనను వారు ఇలా తెల్పిరి. పేదరికంలో ఉండి కూడ ఏ విధముగా వారు త్యాగాలు చేయుచున్నారు, అల్లాహ్‌తాలా వారికి ఏ విధముగా అనుగ్రహిస్తున్నాడు. ఈ అనుగ్రహం వారి విశ్వాసాన్ని ఏ విధముగా పెంచుతుందో చూడండి. సాండామబ్లన్ తురో అను ఒక గ్రామము ఉండేది. ఆ గ్రామములోనే ముహమ్మద్ గారనే ఒక అహ్మదీయులున్నారు. తహ్రీకె జదీద్‌లో వారు వ్రాయించిన చందా చెల్లించలేక పోయిరి. సంవత్సర ముగింపులో వారు నా వద్ద కొన్ని కప్పుల బియ్యం మినహా ఏమియును లేవని తెల్పుచూ, వారు తమ వద్ద ఉన్న ఆ బియ్యంను విక్రయించి చందా వాగ్దానంను చెల్లించిరి. ఆ అహ్మదీయుడు కొన్ని రోజుల తరువాత ఇట్లు తెలిపిరి. నా దూరపు బంధువు ఒకరు నేను చందా చెల్లించిన మరుసటి రోజే ఒక బస్త బియ్యంతో పాటు కొంత నగదు నాకు పంపించెను. వాస్తవానికి నేను కొన్ని కప్పుల బియ్యం అల్లాహ్ తఆలా మార్గములో చెల్లించినందున అల్లాహ్ తఆలా ప్రతిఫలముగా వంద కిలోల బియ్యంతో పాటు కొంత నగదు కూడ అందించెనని తెల్పిరి.

మరల ఘని బసావో ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. ఇందులోకూడ పేదల త్యాగాల ప్రామాణికాలు కనిపించును. అందుకు అల్లాహ్ తాలా వారి విశ్వాసాన్ని ఏ విధముగా ఉత్సాహపరిచెనో తెలుస్తుంది. కబోడూ జమాఅత్ సభ్యులు దయాలు గారుండిరి. వారికి తహ్రీకే జదీద్ చందా అవశ్యకతను

గుర్చి తెల్పినప్పుడు వెంటనే వారు తమ జేబులో చేయివేసి జేబులో ఉన్నటువంటి వెయ్యి సీఫాలను బయటికి తీస్తూ ఈ డబ్బుతో నేను నా పిల్లలకు తినుబంధా రాలను తీసుక రావడం కొరకు మార్కెట్‌కు వెళ్ళుచున్నాను కాని ముందుగా చందా చెల్లించాలని తహ్‌రీకే జదీద్ చందాగా ఆ డబ్బును చెల్లించిరి. ఆ తరువాత ఇంటికి వెళ్ళిపోయిరి. ఇప్పుడు వారి వద్ద డబ్బు లేకుండెను. వారికి చేపలు పట్టుటం వచ్చును, కావున వారు చేపల సామాగ్రిని తీసుకొని చేపలు పట్టుటకు వెళ్ళిపోయిరి. మరల వారిట్లు తెల్పిరి. నేను వల విసిరి కూర్చోగా అల్లాహ్ తాలా దయ వలన ఒక గంటలోనే 73 కిలోల చేపలు నా వలలో చిక్కుకున్నాయి. చుట్టు ఉన్నటువంటి జాలరులు కూడ ఒకవైపు ఈ దృశ్యంను చూసి ఆశ్చర్యపోతూ ఈపై నీవు చాలా అదృష్టవంతుడవు, కేవలం ఒక్క గంటలోనే నీకు ఇన్ని చేపలు చిక్కాయి, మేము రాత్రి నుండి వల వేసి కూర్చున్నాము మాకు ఇన్ని చేపలు చిక్కలేదని తెల్పుతూనే మరోవైపు లోలోన ఆందోళనకు గురైనారు. అప్పుడు నేను ఆలోచించాను. ఇదంత కేవలం తహ్‌రీకే జదీద్ చందాల పుణ్యమని, ఈ విషయాన్నే నేను వారికి కూడ చెప్పాను. గంట క్రితమే నేను నా వద్ద ఉన్న డబ్బును ఇలా చందాగా చెల్లించాను. అందుకే దేవుడు నాకు ఈ విధముగా అనుగ్రహించాడు అని తెలిపాను. కావున ఆ వ్యక్తి మరల మిషన్ హౌజ్‌కు వచ్చి తనకు అధికముగా లాభం వచ్చినందున మళ్ళీ చందా చెల్లించి వెళ్ళిపోయెను." చూడడానికి పేదవారైనను, వారి హృదయాలు మాత్రం ఎంతో సంపన్న గుణాన్ని కల్గియున్నాయి. అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించినప్పుడు వారి హృదయాలలో లోభితనం ఏర్పడదు. అల్లాహ్ తాలా వారికి ఇంకా అధికముగా అనుగ్రహించుటకు ఆ అనుగ్రహంలో నుండి కూడ మళ్ళీ చందా చెల్లించెదరు.

మరల కాంగూ నుండి అమీర్ సాహెబ్ గారిట్లు వ్రాసిరి. బందోనదూ రీజన్ కు చెందిన ఒక ముఅల్లిమ్ గారు జమాఅత్ సభ్యులకు తహరీకే జదీద్‌ను గూర్చి వివరించిరి. ఈ చందాలో పాల్గొనేవారి సంఖ్యను పెంచడం కోసం సభ్యులందరు భాగాస్వాములు కావాలని కోరిరి. నేను వారికి చందాను గూర్చి వివరించిన సమయంలో వారి వద్ద చందా చెల్లించుటకు డబ్బులేకుండెను. నిరు పేదలు, చాలా చిన్న గ్రామము. వారు చందా చెల్లించుటకు నిశ్చయించుకొనిరి. అందుకే వారు అడివికి వెళ్ళి కట్టెలు కొట్టి వాటితో బొగ్గులు తయారు చేశారు. వారి గ్రామములో వాటిని కొనుగోలు చేయువారు ఎవరు లేకుండిరి. పైగా వారు ఒక నదిని దాటి ఇతర గ్రామాలకు వెళ్ళవలసి ఉంటుంది. కావున వారు ఆ బొగ్గులను బస్తాలలో నింపుకొని పడవలో ఒక కష్టమైన ప్రయాణం చేసి వాటిని ఒక నగరానికి తీసుకవెళ్ళి ఆ బొగ్గు బస్తాలను విక్రయించిరి. వారు ఆ బొగ్గు బస్తాలను విక్రయించగా 96వేల ఫ్రాంక్‌లు వచ్చాయి. వారందరు సామూహికముగా గ్రామము పేరున తహ్‌రీకే జదీద్ చందాలో చెల్లించిరి. మొత్తానికి అబ్బురపర్చు మనస్థత్వం గలవారిని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అనుగ్రహించిరి. వీరిని గూర్చి వీరు చేయుచున్న త్యాగాలను చూసి హుజూర్ (అ) తమ జీవితంలోనే ఆశ్చర్యమును వ్యక్తపర్చిరి. (జమీమా అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 313)

తహరీకే జదీద్‌ను ప్రారంభిస్తున్నప్పుడు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) పేదవారి త్యాగాల ప్రామాణికమును తెలుపేవారు. కొందరి వద్ద కోడి గ్రుడ్డు ఉంటే దానిని చందాగా చెల్లించేవారు, కొందరి వద్ద కొన్ని పైసలు ఉండగా వాటిని చందాలో చెల్లించేవారు, ఈ దృశ్యాలు నేడు కూడ మనకు కనిపిస్తున్నాయి. వారు అల్లాహ్ తాలా ఆసక్తిని తమవైపు మళ్ళించుకొనుటకు ఏ విధముగా త్యాగాలు చేయుచున్నారో, లివజ్‌హిల్లాహి ప్రకారం ఏ విధముగా ఖర్చు చేయుచున్నారో మనకు తెలుస్తుంది. ఘని బసావ్‌కు చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. మా దేశంలో కబూకరే అనే ఒక సుదూర మారుమూల గ్రామములో ఒక అహ్మది మహిళ ఉండేవారు. వారి వయస్సు 50 సంవత్సరాలు. చాలా నిరుపేదరాలు. వారికి ఎలాంటి ఆదాయం లేకుండెను. కొన్ని రోజుల క్రితం వారికి తహ్‌రీకే జదీద్ చందాను గూర్చి పరిచయం చేస్తూ, చందాల శుభాలను వారికి తెలియపర్చడం జరిగింది. అందుకు ఆ మహిళ నా వద్ద ఏమి లేదు. ఒక చిన్న కోడి పిల్ల ఉంది. దానిని నేను పెంచి పెద్ద చేసి దానిని అమ్మియేయగా వచ్చిన డబ్బును తహ్‌రీకే జదీద్ చందాగా చెల్లించెదనని నిశ్చయించుకొనిరి. కొన్ని రోజుల గడిచిన తరువాత అక్కడి ప్రాంతములో కోళ్ళకు ఒక అంటు వ్యాధి సోకింది. వారి కోడి కూడ ఒక రోజు జబ్బుకు గురైనది. బంధువు మిత్రువులు ఆ కోడి చచ్చిపోవును. కావున ముందే దానిని కోసివేయుము అని సలహా ఇచ్చిరి. అందుకు వారు నేను ఈ కోడిని కోయను, అలా ఏమి జరుగదు అని వారికి నచ్చజెప్పి, ఓ అల్లాహ్ ! చందా చెల్లించుటకు నా వద్ద ఏమియు లేదు, కావున ఈ కోడిని నీవే కాపాడుము. నాకు సహకరించుము అని దుఆ చేసింది. మరుసటి రోజు చూడగా ఆ కోడి ఆరోగ్యముగా ఉంది. ఆ తరువాత ఆ కోడిని మరో 20 రోజులు జాగ్రతగా పెంచి ఆ తరువాత ముఅల్లిమ్ గారికి తమ వైపు నుండి తహ్‌రీకే జదీద్ చందాగా ఆ కోడిని అప్పగించి వచ్చిరి. మాకు ఎలాంటి సంకేతాలు నిదర్శనాలు కనపడడం లేదు అని ప్రజలు అంటూ ఉంటారు. కాని ఈ చిన్న చిన్న సంఘటనలే ఆ నిరుపేదల విశ్వాసాన్ని పటిష్టం చేయుచుండును. ఈ విధముగా కూడ అల్లాహ్ తాలా ప్రజల విశ్వాసాన్ని పెంపొందించును.

అల్లాహ్ తాలా కరుణా స్వభావు మరో సంఘటన కూడ గలదు. తంజానీయాలోని మారా రీజన్‌కు చెందిన ముఅల్లిమ్ గారు ఈ విధముగా వ్రాసారు. ఒక వినమ్రతగల అహ్మదీయ యువకులైన రాషిద్ హుస్సేన్ గారికి చిన్న పాటి సరుకుల దుకాణం ఉండేది. వాగ్దానం ప్రకారం వారు తమ చందాను పూర్తిగా చెల్లించారు. కాని సంవత్సరపు చివరి సమయంలో మరెవరైన అధికముగా చెల్లించదలచినచో చెల్లించ వచ్చునని మన ముఅల్లిమ్ గారు అందరికి తెల్పిరి. అప్పటికే వారి ఆర్థిక పరిస్థితి కొంచం దయనీయముగా ఉండెను. కావున వారు అధికముగా చెల్లించే స్థితిలో లేకుండిరి. వారి దుకాణంలో కొన్ని వస్తువులు చాలా కాలంగా అమ్మకం లేకపోవడం మూలకు పడి ఉన్నాయి. అవి అమ్ముడు పోతాయనే నమ్మకం కూడ లేకుండెను. వారు తమ వద్ద మూడువేల షిలాంగ్‌లు చందాలో చెల్లించిరి. ఆ తరువాత ఆ రోజు సాయంకాలమే మరల ఆ వ్యక్తి మన ముఅల్లిమ్ గారి వద్దకు వచ్చిఇట్లనిరి. ఈ రోజు ఒక అద్భుతం జరిగింది. నా వద్ద ఉన్న డబ్బును నేను చందాలో చెల్లించాను. దుకాణంలో సామాగ్రి అమ్మకం జరుగడంలేదు. జరుగుతదనే నమ్మకం కూడ లేకుండెను. ఒకవైపు ఆందోళనలో ఉన్నాను. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి. కాని అల్లాహ్ తాలా చందా శుభముల వలన ఊహించని రీతిలో నాకు సహాయమునందించెను. మధ్యాహ్నమే నా వద్దకు ఒక వ్యక్తి వచ్చి నా వద్ద ఉన్న ఆ సామాగ్రిని కొనుగోలు చెసెను. కాని ఆ వ్యక్తి నా వద్ద పడి ఉన్న సామాగ్రిని కొనుగోలు చేసెను. ఫలితముగా నాకు 30వేల షిలాంగ్‌లు వచ్చాయి. ఇవన్ని అల్లాహ్ తాలా నాకు చందాల ఫలితముగా అనుగ్రహించాడు అని తెలిపెను.

మరల సెంట్రల్ ఆఫ్రీకాకు చెందిన బాంగీ నగరానికి చెందిన అర్జానా సాహెబ్‌గారిని గూర్చి ఈ విధముగా తెలుపడం జరిగింది. ల్లాహ్ తాలా వారికి అనుగ్రహించడం కొరకు వారి విశ్వాసాన్ని పటిష్టం చేయడం కోసం ఏ విధమైన అద్భుతాన్ని చూపాడో చూడండి. వీరు నూతన అహ్మదీయులు. అహ్మదియ్యత్‌ను స్వీకరించి 8 మాసాలే అవుతున్నాయి. నాలో మార్పు చోటు చేసుకుంది. ఎం.టి.ఏ కూడ క్రమం తప్పకుండా చూసేవారు. జుమా ప్రసంగం కూడ క్రమం తప్పకుండా చూసేవారు. వారిట్లనిరి. నేను క్రమం తప్పకుండా మీ జుమా ప్రసంగంను వినేవాడిని. ఒకరోజు జుమా ప్రసంగంలో దైవ మార్గంలో ఖర్చు చేయువారు ఎన్నడు పేదవారు కాదని, అల్లాహ్ తాలా వారి సంపదలో శుభములు కల్గించు అని మీరు తెల్పుచుండగా నేను విన్నాను. ఆ సమయంలో తహ్‌రీకు జదీద్‌ను గూర్చి ముఅల్లిమ్ గారు కూడ ప్రోత్సహిస్తున్నారు. అందుకు ఆ శుభములను నేను కూడ చూస్తాను అని ఆలోచించుకోసాగితిని. ఆ సమయంలో నా జేబులో కేవలం 500 ఫ్రాంక్‌లే ఉండెను. చాలా తక్కువ డబ్బు. నేనుఆ డబ్బును చందాగా చెల్లించాను. రాత్రి వేళ నాలో ఆందోళన మొదలైంది. కాని అల్లాహ్ తాలా రెట్టింపు చేసి తిరిగి ఇస్తాడనే ఖలీఫతుల్ మసీహ్ చెప్పిన మాటలు నాకు గుర్తుకువచ్చాయి. నేను ఆ 500ల ఫ్రాంక్‌లను చందాగా చెల్లించాను. వీరు నూతన అహ్మదీయులు. విశ్వాసరీత్యా కొంచం

బలహీనముగా ఉండిరి. అనగా పటిష్టమైన విశ్వాసం అప్పటివరకు వారికి లభించకుండెను. మొత్తానికి మంచి సదుద్దేశంను కల్గి యుండిరి. అల్లాహ్ తాలా ఎలాంటి అద్భుతమును చూపునో చూడాలనే ఉద్దేశంతో నేను మిషన్ హౌజ్‌లోనే నాలుగు , ఐదు గంటల వ్యవధి వరకు వేచి యున్నాను. అంతలోనే మా బంధువు ఒకరు నాకు ఫోన్ చేసి నా వద్ద కొన్ని వజ్రాలు ఉన్నాయి. వాటిని మీ నగరంలో విక్రయించాలని భావిస్తున్నాను అని తెల్పిరి. అక్కడ నాకు తెలిసిన వారు ఎవరు లేరు, కావున నీవు నాకు సహకరించుమని కోరిరి. కావున వారు నా వద్దకు రాగానే నేను వారికి ఒక వజ్రాల వ్యాపారి వద్దకు తీసుకవెళ్ళాను. అక్కడ వజ్రాల వ్యాపారం కూడ సాగుతుంది. ఆ వజ్రాలను విక్రయించిన తరువాత అతడు బహుశా వారి మిత్రుడులేదా బంధువు కావచ్చును 27వేల ఫ్రాంక్‌లను నాకు బహుమానంగా ఇచ్చెను. ఇతడే కాదు వజ్రాలు కొనుగోలు చేసిన వ్యాపారి కూడ 10వేల ఫ్రాంక్‌లు బహుమానం ఇచ్చెను. కావున వారు మరల ఇట్లనిరి. నేను కేవలం 500 ఫ్రాంక్‌లు మాత్రమే చందా చెల్లించాను. కాని అల్లాహ్ తాలా కొన్ని గంటలలోనే నాకు 27వేల ఫ్రాంక్‌లను బహుమానంగా అనుగ్రహించెను.

అల్లాహ్ తఆలా తనతో ఎలా వ్యవహరించాడో, ఎలా తన విశ్వాసము పెరిగినదో తెలుపుచు ఇంగ్లాండ్‌లోని ఒక మహిళ ఇలా తెలిపారు. నేను తహ్‌రీకె జదీద్ చందా చెల్లించితిని. అనంతరం మన టార్గెట్ పూర్తి చేయుటకు మరి కొంత నగదు అవసరమున్నదని స్థానిక మహిళా సదర్ గారు నాకు సమాచార మందించిరి. అప్పుడు నేను అధికముగా చెల్లించకూడదని భావించాను. ఎందుకనగా నా వద్ద ఉన్న డబ్బును నేను ఇతర కార్యక్రమాల కోసం ఖర్చు చేయాలని భావించాను. కాని తరువాత నేను అధికముగా చెందా చెల్లించాలని నిర్ణయించు కున్నాను. కావున నా వద్ద ఉన్నటువంటి మొత్తం డబ్బును నేను చందాగా చెల్లించాను. మరుసటి రోజు నేను నా బ్యాంక్ అకౌంట్‌ను చూసి విస్తూపోయాను. అందులో నేను చందా చెల్లించిన దాని కంటే నాలుగు రెట్లు అధికముగా జమా అయ్యాయి. అది లభించే ఆశ సైతం నాకు లేకుండెను. కావున ఆఫ్రీకాలోనే కాకుండా సదుద్దేశంతో చేయుత్యాగాల వలన అల్లాహ్ తాలా యూరప్ ప్రజలకు కూడ తమ శుభములను చూపుతున్నాడు.

మరల బుకీనా ఫాసూ అమీర్ గారు ఈవిధముగా వ్రాసారు. కోలోకు చెందిన సావాడు గారనే ఒక అహ్మదీ గలడు. తహ్‌రీకే జదీద్ చందాలో ప్రతి మాసం 100 ఫ్రాంక్‌లను చెల్లించేవాడు. వారికి ఒకరు ఒకసారి మూడు మేకలను బహుమానంగా ఇచ్చిరి. అందులో ఒకదానిని వారు తహ్‌రీకే జదీద్ కోసం అప్పగించిరి. మిగిలిన రెండింటిని వారు తమ వద్దనే ఉంచుకున్నారు. అల్లాహ్ తాలా వారి మేకలలో ఎన్ని శుభాలు కల్గించాడనగా, ఇప్పుడు వారి వద్ద ఒక మేకల మందయే గలదు. కావున వారు ఇప్పుడు ప్రతినెల 100 ఫ్రాంక్‌లకు బదులుగా వెయ్యి ఫ్రాంక్‌లను చందాలుగా చెల్లిస్తున్నారు.

మరల స్వచ్ఛత, విధేయత త్యాగాల స్ఫూర్తికి చెందిన మరొక ఘటన ఏమిటనగా, బెనీన్‌కు చెందిన లూకోసాకు చెందిన ముబల్లిఘ్ గారు ఇట్లు వ్రాసిరి. లోకోలో వరదలు వచ్చాయి, ప్రయాణం చేయడానికి చాలా ఇబ్బంది కరంగా ఉంది. కొన్ని ప్రాంతాల వారితో ఫోన్‌తో సంప్రదింపులు జరుగుచున్నాయి. కాని సరిహద్దు ప్రాంతం కావడం వలన అందరితో సంప్రదింపులు జరుగడం లేదు. ప్రాంతీయ మిష్నరి గారు ఆ సమయంలో ఒక సలహా ఇచ్చారు. పోలీసుల వద్ద బోట్లు ఉన్నాయి. వారిని మనం సంప్రదించినచో వారి సహాయం మేరకు మనం మన జమాఅత్ సభ్యుల పరిస్థితి ఎలా ఎందో తెలుసుకొనుటకు వారి వద్దకు వెళ్ళవచ్చును అని సూచించిరి. ఈ విషయమై పోలీస్ వారితో చర్చింగా వారు పెట్రోలు ఖర్చు భరించినచో సహాయము చేయుదుమని తెల్పిరి. మొత్తానికి మేము పోలీసుల బోట్ సాహాయంతో మేము సరిహద్దు ప్రాంతాలలో ఉన్నటు వంటి జమాఅత్ సభ్యులను కలవడం కొరకు వెళ్ళాము. అక్కడి సదర్ జమాఅత్‌ను మేము కలువగానే వారు ఏడ్వసాగిరి. వారికి చాలా నష్టం వాటిల్లిందనే విషయం మాకు తెలుసు. వారి పంటలు కూడ నీట మునిగి ఎందుకు పనికి రాకుండా పోయాయి. వారి ఇంటి ఒక గోడ కూడ కూలింది. అల్లాహ్ తాలా దయ చూపునని మేము వారికి ధైర్యం చెప్పాము. మీ నష్టాన్ని కూడ అల్లాహ్ తాలా పూరించును. అందుకు వారు నాకు నష్టం వాటిల్లిందని మేము బాధ పడడం లేదు. వరదలు రావడానికి ముందే మేము చందా కోసం డబ్బులు ప్రోగు చేసి ఉంచాము. ముఅల్లిమ్ గారు వచ్చినచో చందా ఇవ్వవలెనని ఎదురు చూస్తున్నాము. కాని ఈ వరదల వలన నలువైపుల దారులు మూసుక పోయాయి. ఈఅ విషయమే నన్ను కలిచి వేస్తుంది. అందుకు నేను ఓ అల్లాహ్! నా చందా కేంద్రానికి పంపించడానికి నా వద్ద ఎలాంటి మార్గము లేదు. రోజులు కూడ చాలా తక్కువగా ఉన్నాయి. ఏదైన మార్గాన్ని నీవే చూపుము అని దుఆ చేశాను. కావున నేడు మీరు మా పరిస్థితిని చూడడానికి వచ్చారు, చందా తీసుకవెళ్ళడానికి కాదని తెలిసి, నా దుఆను అల్లాహ్‌తాలా ఇంత త్వరగా స్వీకరించాడా అని తెలుసుకొని నాకు దు:ఖం ఆగడం లేదు. కావున నేను నా బాధ్యతను పూర్తిగా నెరవేర్చు అవకాశం వచ్చింది. నా నష్టానికి ఎలాంటి బాధలేదు. నాకున్న బాధంతయు ఒక్కటే నేను అల్లాహ్ తాలాతో చేసిన వాగ్దానం పూర్తి చేయాలని, దేవుని శ్రద్ధను పొందుటకు నేను చేయు త్యాగము సమయంలోనే పూర్తిగా చెల్లించాలని బాధ పడుచున్నాను.

ఇండియా నుండి తహ్‌రీకె జదీద్ ఇన్స్‌పెక్టర్ ఇబ్రాహీమ్ గారిట్లు వ్రాసిరి. ఇందులో కూడ అల్లాహ్ తాలా అతని పట్ల చూపిన ఆప్యాయత కనిపిస్తుంది. గుల్బర్గాకు చెందిన ఒక యువకునికి బెంగళూరులో నెలకు 20 వేల రూ॥ల ఉద్యోగము లభించినది. హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఉపదేశంలో ఉన్నట్లు త్యాగ ప్రామాణికము అనగా జీతములోని అర్ధ భాగము త్యాగము చేయుట గురించి ఆ యువకునికి తెలుపబడెను. (ఖుత్బాతే మహ్‌మూద్ ఃసంపుటి 28, పుట 173, మే 9, 1947). వారి కుటుంబ పరిస్థితులు మంచిగా లేకున్నను వారు పది వేల రూ॥ల చందా వ్రాయించిరి. ఇప్పుడిప్పుడే నీకు క్రొత్త ఉద్యోగము లభించినది, ఇంత చందా వ్రాయించకూడదు, తర్వాత ఇబ్బంది కలుగునని వారి బంధువులు నచ్చజెప్పిరి. మానవుడు పూర్తిగా ప్రయత్నించ నంత వరకు దేవదూతలు అతనిలో సంపూర్ణ శక్తి, బలము కలిగించరని హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు తెలిపినందున (ఖుత్బాతే మహ్‌మూద్ సంపుటి 32, పుట 136, జుమా ప్రసంగం సెప్టెంబర్ 7, 1951) నాకు తోచినది నేను వ్రాయించితిని అని ఆ యువకుడు సమా ధానమిచ్చెను. ఈ విషయము తర్వాత కొన్ని రోజులు మాత్రమే గడిచెను. వారికి మరో కంపనీలో ఉద్యోగము లభించినది. వారక్కడ నెలకు ఒక లక్ష 27 వేల రూ॥ల వేతనము పొందుతున్నారు. ఇది కూడ చందా శుభమని వారంటున్నారు.

కేరళ రాష్ట్ర ఇన్స్‌పెక్టర్ తహ్‌రీకె జదీద్ గారిట్లు వ్రాసిరి. వినమ్రులైన ఒక అహ్మదీ కరులాయినివాసి తహ్‌రీకె జదీద్ ధన త్యాగములో చాలా గొప్ప త్యాగ స్థానములో ఉండేవారు. చందాల విషయంలో చాలా ముందుండే వారు. వీరు ఫర్నీచర్ వ్యాపారం చేస్తుంటారు. వకీలుల్ మాల్ పర్యటన చేసినప్పుడు వారు దుఆ కొరకు తమ ఫ్యాక్టరీల వద్దకు తీసుకవెళ్ళిరి. ప్రస్తుత రోజులలో వ్యాపారాలు సరిగా నడవడం లేదు. కావున దుఆ చేయగలరు అని దుఆ చేయించిరి. పరిస్థితులు అనుకూలించకున్నను ఈ సంవత్సరం వారు 15 లక్షల చందా వ్రాయించిరి. కాని సంవత్సర మొత్తంలో రెండు లక్షలు మాత్రమే చెల్లించగలిగిరి. సమయము చాలా తక్కువుండెను. ఇంత చందా ఎలా చెల్లించాలని ఆందోళన చెందుతుండిరి. బాధ పడుచుండిరి. నాకు కూడ దుఆ కొరకు వ్రాసిరి. ఆర్థిక సంవత్సర చివరి తేదీ అయినందున ఏదో ఒక రకంగా చందా చెల్లించే అనుగ్రహము అల్లాహ్ తఆలా కలిగించాలని నాకు

| హ్జ్రత్ అమీరుల్ మోమినీన్ | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag*

ఉత్తరము వ్రాసిరి. అనంతరం కొన్ని గంటలు గడవగానే ఒక భారీ నగదు వారి ఖాతాలో వచ్చిపడెను. తద్వారా వారు తమ చందా వాగ్దానము మేరకు చెల్లించడమే కాక ఇంకా పెద్ద నగదు అదనంగా కూడ చెల్లించిరి.

బెనిన్ రీజన్ నాతీటాంగో ముఅల్లిమ్ గారిట్లు వ్రాసిరి. కతమ్‌పోతీ జమాఅత్‌లోని ఒక మిత్రునికి చందా తహ్‌రీకె జదీద్ గురించి తెలుపబడెను. కావున తక్షణమే వారు మూడు వేల సీఫా రూ॥ తీసి చెల్లించిరి. ముఅల్లిమ్ గారిట్లు తెలిపిరి. ఇంత ఎక్కువగా పెంచి ఇవ్వడానికి గల కారణమేమిటని నేను ఆశ్చర్యానికి లోనైతిని. ఎందుకనగా వారికి ఎంత చెప్పినను వారు ఇప్పటి వరకు ఎన్నడు 500 ఫ్రాంక్‌సీఫాలను మించి ఇవ్వలేదు. అందుకు నీవు ఇంత మొత్తాన్ని ఒక్కసారిగా పెంచడానికి గల కారణమేమిటి అని ప్రశ్నించాను. అందుకు ఆ మిత్రులు ఇట్లు సమాధానమిచ్చిరి. నేను చందాలో చాలా అలసత్వము ప్రదర్శిస్తాను. కావున ఇబ్బందులు పెరిగి పోతాయి. పంట కూడ మంచిగా రావడం లేదు. చందా వలన ఎంత శుభము కలుగుతుందో చూద్దామనే ఆలోచనతో నేను గతములో చివరిసారి చందా ఇచ్చినప్పుడు భావించితిని. చందా శుభముల వలన అల్లాహ్ తఆలా తెలియకుండానే సహకరించి, మన అవసరాలను పూర్తి చేస్తాడని నాకు అనుభవమైనది. కావున నాకు స్వయముగా అనుభూతి లభించినందున నేను మీరు ప్రోత్సహించుటకు ముందే 5 రెట్లు ఎక్కువ చేసి ఒక విధముగా ఆరు రెట్లు పెంచి చందా చెల్లిస్తున్నాను అని తెల్పిరి.

కెనడా దేశంలోని వాన్ జమాఅత్‌కు చెందిన పిల్లల ఉదాహరణలు చూడండి. అక్కడి సదర్‌గారు ఈ విధముగా తెలిపారు. మేము జమాఅత్‌లో తహ్‌రీకే జందా వాగ్దానాలను పూర్తి చేయు పనిలో నిమగ్నమై ఉన్నాము. అందుకు బాలబాలికలకు కూడ తహ్‌రీకే జదీద్ చందాను గూర్చి తెలియజేయడం జరిగింది. వారు కూడ వారి పొదుపు డబ్బాలలో ఉన్నందంతయు తీసుకవచ్చి చందాగా చెల్లించారు. వారిలో ఒక యువతి కొన్ని రోజుల క్రిందనే ఇంజనీరింగ్ పూర్తి చేసింది. ఆ బాలిక వద్ద ఉన్న డబ్బునంతయు తహ్‌రీకే జదీద్ చందాగా చెల్లించినది. గతంలో ఆ యువతి ఉద్యోగం కోసం ఇంటర్వ్యూలలో పాల్గొనెది. కాని ఉద్యోగం సంపాదించలేక పోయింది. చందా చెల్లించిన మరుసటి రోజే ఒక ఉద్యోగానికి చెందిన ఇంటర్వ్యూకు ఉండెను. ఇంటర్వ్యూ నుండి తిరిగి వస్తూనే ఎంతో ఆనందమును వ్యక్త పర్చినది. ఇంటర్వ్యూ సమయంలో ఏదో తెలియని శక్తి వారి వెంట ఉన్నట్లు తెలిసింది. ఎంతో సులువుగా అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చింది. ఆ కంపెనిలో ఉద్యోగం కోసం చాలా మంది ఇంటర్వ్యూ ఇచ్చారు. అందరు చాలా బాగా ఉంది, కాని ఇంటర్వ్యూ ఫలితాలు సంవత్సరము చివరిలో వెలువడుతాయని ఆలోచించుకోసాగిరి. కాని రెండు రోజుల తరువాతయే ఈ యువతికి మీరు ఎంచుకోబడ్డారని ఫోన్ వచ్చింది. ఫిబ్రవరి 2020 నుండి పని ప్రారంభించవలసి ఉంటుంది అని తెల్పిరి. మరల రెండు రోజుల తరువాత మిగిలిన వారు ఫిబ్రవరి నుండి ప్రారంభించెదరు, మీరు నవంబర్ నుండే పని కొనసాగించాలి అని తెల్పిరి. ఫలితముగా ఆ యువతి విశ్వాసం కూడ పటిష్టమైనది. విశ్వాసం కూడ పెరిగింది, అల్లాహ్ తాలా అనుగ్రహాలను కూడ చూశారు.

ప్రస్తుతం అల్లాహ్ తాలా అన్ని దేశాలలో ఆర్థిక త్యాగాల తరువాత తన అనుగ్రహమపు దృశ్యాలను బహిర్గత పర్చుతున్నాడు. మాస్కో ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఇప్పుడు ప్రతి దేశములో త్యాగముల తర్వాత అల్లాహ్ తన శుభముల దృశ్యములను చూపిస్తున్నాడు. ఉజ్బెకిస్తాన్‌లోని ఒక మిత్రుడు జాయిర్ గారికి చందా తహ్‌రీకె జదీద్ గురించి తెలుపబడెను. వీరు చాలా కాలం నుండి పని చేయుటకు మాస్కోకు వచ్చేవారు, కొన్ని రోజులు మాస్కోలో ఉండేవారు, ఆ తరువాత డబ్బులు పోగుచేసుకొని తిరిగి ఉజ్బెకిస్తాన్‌కు వెళ్ళేవారు. వీరి భార్య బైఅత్‌కు పూర్వము కొంత సహనంను వహించింది. కాని ఆ తరువాత జమాఅత్‌ను గూర్చి తెలుసుకోవడం కోసం పుస్తకాలు చదవడం, ఆ తరువాత దుఆలు చేసి చివరికి బైఅత్ చేసింది. కొన్ని రోజుల క్రితమే వారికి తహ్‌రీకే జదీద్ చందాలను గూర్చి తెలియపర్చడం జరిగింది. కావున మీ భార్యను కూడ తహ్‌రీకే జదీద్ చందాలో భాగాస్వాములను చేయండి అని కోరగా, బదులుగా వారిట్లు తెలిపిరి. వారు ప్రస్తుతం ఉజ్బెకిస్తాన్‌లో ట్యాక్సి నడుపుతున్నారు. వారి భార్య దర్జీ పని చేస్తుంది. తమ ఆదాయమును మూడు భాగాలుగా విభజించి ఒక భాగము పిల్లల కొరకు రెండవ భాగము ఇంటి ఖర్చులకు మూడవ భాగము అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేయు సూత్రమును ఇద్దరు భార్యాభర్తలు పాటిస్తున్నారు. ఈ విధంగా భార్యాభర్తలిద్దరు సంతృప్తికరమైన కుటుంబ జీవితము ఆనందముగా గడుపుతున్నారు. చందాలలో పాల్గొంటున్నప్పటి నుండి అల్లాహ్ తఆలా వారికి ప్రత్యేక శుభములు అందిస్తున్నాడు. వారి ఆదాయములో ఎంత శుభము కలిగినదనగా గతములో ఎన్నడు లేని ఆదాయము ఇప్పుడు వస్తుంది.

మరల రష్యానుండి ముబల్లిఘ్ ఇంచార్జ్ గారు ఈ విధముగా వ్రాసారు. మాస్కోకు చెందిన రిసాలన్ గారు కూలిపని చేసుకునేవారు. కొన్ని సంవత్సరాల క్రితం వారు తమ స్వంత ఇంటిని నిర్మించుకోవడం కోసం చాలా పెద్ద మొత్తాన్ని అప్పుగా తీసుకున్నారు. చాలా కాలం నుండి రాత్రింభవళ్ళు కష్టపడి ఆ అప్పు తీర్చుటకు ప్రయత్నిస్తున్నారు. ఒకరోజు వారు ఫోన్ చేసి నేను మీకు ఇప్పుడే చందాను పంపాలను కుంటున్నాను అని తెల్పిరి. వాస్తవాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నించినప్పుడు వారిట్లు తెల్పిరి. వారు పని చేయుచున్న చోట వారి కూలి డబ్బు గుత్తేదారుడి వద్ద ఆగిపోయింది. ఈ విషయాన్ని గూర్చి వారు దుఆ కోసం కూడ నాకు లేఖలు వ్రాసారు. అలా గుత్తేదారుడి వద్ద ఉన్నటువంటి డబ్బును అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో వారికి ఇప్పించెను. కావున సాధ్యమైనంత త్వరగా చందా చెల్లించాలనే కోరిన నా మనస్సులో బలంగా నాటుకపోయిందని తెల్పిరి. అలా వెంటనే వారు తమ స్థాయికి మించిన ఒక పెద్ద నగదును చందాగా మన ముబల్లిఘ్ గారికి చెల్లించిరి.

జర్మనీ జమాఅత్‌లోని ఒక మహిళ ఇట్లు వ్రాసిరి. నేను రెండు నెలల గర్భిణిగా వున్నప్పుడు ప్రతి నెల ఒక వంద యూరోల రూ॥లు నేను తహ్‌రీకె జదీద్‌లో చందా చెల్లిస్తానని చాలా దుఆ చేసి వాగ్దానము చేసితిని. ఏడు నెలలు తృప్తిగా గడిచినవి, ఇబ్బందులు తొలగిపోయినవి. అల్లాహ్ తఆలా కరుణించి కుమారుణ్ణి ప్రసాదించెను. ఇప్పటికి నేను అల్లాహ్ తఆలాతో చేసిన వాగ్దానము ప్రకారము తహ్‌రీకె జదీద్‌లో ప్రతి నెల ఒక వంద యూరోలు చెల్లిస్తున్నాను.

ప్రపంచలోని ఈ ప్రాంతము ప్రాపంచికంపై పడిపోయింది. దేవుని నుండి దూరమవుచున్నారు. కాని ఇక్కడ మాత్రం అల్లాహ్ తాలా అహ్మదీయులకు తమ అనుగ్రహంతో సత్కరిస్తూ తన ఉనికికి చెందిన నిదర్శనాలను తెల్పుతూ అహ్మదియ్యత్ వాస్తవికత, సత్యతను గూర్చి కూడ వారికి తెలియజేయుచున్నాడు.

లటూయాకు చెందిన ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. అజ్బకిస్తాన్ దేశానికి చెందిన బుఖారా రాష్ట్ర వహైదూఫ్ గారికి కొన్ని సంవత్సరాల పూర్వం అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యం లభించింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారిలో విశ్వాసం, స్వచ్ఛత పెరిగిపోసాగినవి. వారు వారి కుటుంబ సభ్యులతో వ్యవహరిస్తున్న విధానాన్ని చూసి వారి భార్యకూడ బైఅత్ చేసి

| ఇమామ్ వాఖ్యములు | “ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)***

| ఇమామ్ వాఖ్యములు | “ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

జమాఅత్‌లో చేరింది. వారు నాకు ఫోన్‌లో చందా చెల్లించిన విషయాన్ని గూర్చి తెల్పిరి. వారు కొన్ని రోజులు అజ్బకిస్తాన్‌లో మరి కొన్ని రోజులు రష్యాలో పని చేసేవారు. ఈ సంవత్సరము వారు బుఖారి పట్టణంలో ఒక ఫ్లాట్‌ను కొనుగోలు చేశారు. అందుకోసం వారు తమ వాహనంను కూడ విక్రయించిరి. మరల వారిట్లనిరి. నేను రష్యాకు వెళ్ళుటకు ముందు అల్లాహ్ తాలాతో ఒక ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకుంటిని. ఈ క్రమంలోనే నేను చందాలు చెల్లిండం ప్రారంభించాను. ఫలితముగా మరల నాకు వాహనం కొనుగోలు చేయు అవకాశంను అల్లాహ్ తాలా కల్పించెను. చందాలు చెల్లించడం ద్వారా అల్లాహ్ తాలా నాకు ఎన్ని శుభాలను కలుగజేశాడనగా, నాకు ఎక్కువగా పని దొరకడం ప్రారంభమైంది, ఫలితముగా నేను నా ఇంటి గృహోపకారాలను కొనుగోలు చేయుటకు కావలసిన డబ్బుకూడ చాలా ప్రోగైంది. అలా నేను బుఖారకు తిరిగి వచ్చిన తరువాత వాహనంను కొనుగోలు చేశాను. గతంలో ఉన్న వాహనం కంటే చాలా మంచి వాహనంను కొనుగోలు చేశాను. ఇవన్ని చందాల ప్రతిఫలాలు. అంతేగాని ఇంత పెద్ద మొత్తాన్ని ప్రోగు చేయడం నా వల్ల సాధ్యమయ్యేది కాదు. కొన్ని సంవత్సరాల క్రితమే వారు బైఅత్ చేశారు. నా విశ్వాసం కూడ పెరుగసాగింది.

గని బసావుకు చెందిన ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. ఒక జన్మత: అహ్మదీయుడికి పదే పదే తహ్‌రీకే జదీద్ చందాను గూర్చి వివరించినను ఎలాంటి స్పందన లేకుండా ఉండేవారు. వారు ఒరలు తయారు చేసే వ్యాపారంను మొదటు పెట్టారు, ఒకరోజు 40 సిమెంట్ బస్తాలతో ఒరలు పోసారు. రాత్రికి రాత్రి పెద్ద వర్షం వచ్చింది, ఆ ఒరలన్ని నీటిలో కరిగిపోయాయి. పూర్తిగా నష్టం వాటిల్లింది. మరల వారిట్లు తెల్పిరి. రాత్రి వేళ ఆవేధనతో పడుకోగా కలలో నా తండ్రిగారు వచ్చి నీవు నీ చందాలను చెల్లించినావా? అని ప్రశ్నించిరి. ఇలా ప్రశ్నించి వారు వెళ్ళిపోయిరి. ఉదయం వేళ ఇద్రీస్ గారు మిషన్ హౌజ్‌కు చేరుకొని ఇట్లనిరి. మీరు తహ్‌రీకే జదీద్ చందాను గూర్చి నాకు తెల్పినారు. కావున నేను నా చందాను చెల్లిస్తాను అని చెప్పి తన వద్ద ఉన్నటువంటి రెండువేల ఫ్రాంక్‌లను చందాగా చెల్లించిరి. మరోవైపు అల్లాహ్ తలా వారి నష్టాన్ని పూర్తి చేయుటకు ఒక క్రొత్త కాంట్రాక్ట్‌ను ఇప్పించిరి. దాని వలన వారికి 8 లక్షల రూపాయలు వచ్చాయి, ఫలితముగా వారు నష్ట పోయిన డబ్బును అనగా అప్పును తీర్చుకున్నారు. అల్లాహ్ తాలా దయానుగ్రహంతో వారు వసియ్యత్ కూడ చేశారు. వారి విశ్వాసం కూడ పటిష్టమైంది.

మాయూట్ ఐలాండ్‌కు చెందిన మిత్రులు అలీ ముహమ్మద్ గారు ఉన్నారు. వారి వద్ద ఎలాంటి ఒక ఖచ్చితమైన పని ఉండేది కాదు. నేను చందా తహ్‌రీకే జదీద్‌ను చెల్లించడం ప్రారంభించిన నాటి నుండి నాకు పని వెదుకోవలసిన అవసరమే రాలేదు. ఒక పని పూర్తి కావడంతోనే రెండవ పని దొరికేది. చందా చెల్లించిన నాటి నుండి నాకు ప్రతిరోజు పని దొరుకుతూనే ఉంది. కొన్ని సంవత్సరాల క్రితమే వీరి గ్రామములో జమాఅత్ స్థిరపడింది. కాని విశ్వాసం, స్వచ్ఛతలో చాలా అభివృద్ధి స్థాయికి చేరుకొనిరి.

మరల ఇండోనేషియాకు చెందిన అమీర్ గారు ఈ విధముగా తెల్పిరి. పెంగ్టాన్ జమాఅత్‌లో వారియోను అను ఒక అహ్మది మిత్రుడు ఉండే వారు. ఒక్కడే ఉండేవారు, వారి భార్య చనిపోయింది. వారు చందా చెల్లించుటకు వారు ఎంచుకున్న విధానాలను చూసినచో ఆశ్చర్యమేస్తుంది. వారిలో చాలా స్వచ్ఛత, విధేయతలు గలవు. వ్యవసాయం చేసుకునేవారు, చాలా పేదవారు, పిల్లల పెళ్ళిలు అయ్యాయి, కాని భార్యలేదు. ప్రచారం, క్రమశిక్షణ కార్యక్రమాలలో ముబల్లిఘ్‌గారికి ఎల్లప్పుడు సహకరించేవారు. ఒక చిన్న పాటి వ్యవసాయ భూమి ఉండేది. రైతులకు కొన్ని నెలల తరువాత ఆదాయం సమకూరుతుంది. కాని వారు ప్రతి నెల చందా చెల్లించేవారు, అందుకు మన ముబల్లిఘ్‌గారు వారితో మీకు 3 లేదా 4 నెలలకు ఒకసారి ఆదాయం వస్తుంది. కాని మీరు ప్రతి నెలా ఎలా చందాను చెల్లించ గలుగుతున్నారు అని ప్రశ్నించగా, వారిట్లు సమాధానమిచ్చిరి. నేను నా భూమిలో కొంత భాగం అరటి తోటను పెంచాను. అది కూడ ఎలా పెంచాననగా ఒక భాగంలో కొన్ని చెట్లను ముందు నాటాను, రెండవ భాగంలో కొన్ని రోజుల తరువాత నాటాను. ఆ తరువాత భాగంలో తరువాత కాలంలో నాటాను. అరటి తోట సంవత్సర మంతయు అరటి కాయలను కాస్తుంది. కావున ప్రతి నెల కొన్ని అరటి గెలలు కాపుకు వస్తాయి, వాటిని కోసి మార్కెట్‌లో విక్రయిస్తాను. వాటితో క్రమం తప్పకుండా ప్రతి నెల చందా చెల్లిస్తాను అని సమాధానమిచ్చిరి.

మరల ఇండోనేషియాకు చెందిన అమీర్ గారు ఈ విధముగా వ్రాస్తున్నారు. పాసర్ పెంగారియాకు చెందిన ఒక జమాఅత్‌లో ఒక నూతన అహ్మదీయుడు గలడు. కొంత కాలము పూర్వమే వారు బైఅత్ చేసిరి. కాని భార్యవైపు నుండి చాలా వ్యతిరేకతను ఎదుర్కొనసాగిరి. అయినా కూడ వారు తమ విశ్వాసంపై పటిష్టముగా ఉన్నారు. తహ్‌రీకే జదీద్‌కు చెందిన నూతన సంవత్సరము ప్రారంభము కాగానే మన ముబల్లిఘ్ గారు వారికి తహ్‌రీకే జదీద్ యొక్క ఆర్థిక జీహాద్‌ను గూర్చి వారికి తెలియపర్చిరి. అందుకు వారు 5లక్షల ఇండోనేషియన్ కరెన్సీని చెల్లించుటకు వాగ్దానం చేసిరి. ఇండోనేషియన్ దేశ కరెన్సీకీ విలువ చాలా తక్కువగా యున్నది. అయినా కూడ అక్కడి వారికి ఇది చాలా పెద్ద మొత్తం. ఒక ప్రభుత్వ ఆమోదిత ప్రైవేట్ రంగా ఉపాధ్యాయులు వీరు. వీరికి జీతం చాలా తక్కువగా ఉంటుంది. అందుకు మన ముబల్లిఘ్ గారు మీరు ఇంత పెద్ద మొత్తాన్ని వ్రాయిస్తున్నారు. మీరు దీనిని చెల్లించగలరా?. మీరు మిమ్ములను కష్టాలలో వేసుకొనకుము అని తెల్పిరి. అందుకు వారు ఎంతో నమ్మకంతో మీరు ఈ మొత్తాన్నే నా వాగ్ధానముగా వ్రాసుకొనండి. అని తెల్పిరి. ఆ తరువాత రమజాన్ మాసంలో పూర్తిగా చెల్లించు వారి కొరకు ప్రోత్సహించగా ఆ సమయంలో వీరు కూడ పూర్తిగా తమ వాగ్దానంను చెల్లించిరి. ఒకరోజు వారి బంధువు ఒకరు వారికి ఒక మూసి ఉన్న కవరును వారికి అందించిరి. కాని వారు ఆ కవరును తెరువకుండా నేరుగా సదర్ గారి ఇంటికి వెళ్ళి ఈ కవరులో ఉన్నదంతయు తహ్‌రీకే జదీద్ చందాకు చెల్లిస్తున్నాను అని తెల్పిరి. సదర్ గారు ఆ కవరును తెరిచి చూడగా అందులో పూర్తిగా 5 లక్షల ఇండోనేషియన్ రూపాయలు గలవు. కావున వారు ఆ సమయంలోనే తమ వాగ్దానంను పూర్తి చేసిరి.

మరల పిల్లల స్వచ్ఛత, తాగ్యాల స్ఫూర్తిని, ఆవశ్యకత మొ॥నవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో మనకు కనిపించును. ఈ స్ఫూర్తిని వారు (అ) తమ జమాఅత్‌లో కల్పించిరి. ఘూనా నుండి ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. కొన్ని రోజుల క్రితం జుమా ప్రసంగంలో ఆర్థిక త్యాగాలను గూర్చి ప్రత్యేకించి తహ్‌రీకే జదీద్‌ను గూర్చి జుమా ప్రసంగం చేశాను. అందులో మనం మన పిల్లలకు కూడ త్యాగాలను గూర్చి అలవాటు చేయించాలి. తమ చేతుల ద్వారానే పిల్లలు చందాలు ఇచ్చునట్లుగా చూడాలని వారికి తెలియపర్చాను. ఆ తరువాత మరుసటి జుమా రోజు 9 నుండి 10







సంవత్సరాల వయస్సు ఉన్నటువంటి ఒక బాలుడు కొంత డబ్బును తీసుకవచ్చి తహ్రీకే జదీద్ చందాలో చెల్లించుటకు ఇచ్చిరి. వివరాలు అడుగగా, చందా తహ్రీకే జదీద్ కోసం నేను మా తల్లిదండ్రులను చందా అడుగగా ఏవో కారణాల చేత ఇవ్వలేదు. అందుకు నేను ఒక దుకాణంలో కూలి పని చేయడం ప్రారంభించాను. ఫలితముగా వచ్చిన డబ్బునే నేను చందా రూపంలో చెల్లించాను అని తెలిపెను.

మరల సెరిలోవన్ ఉదాహరణ గలదు. అక్కడి కెనిమాకు చెందిన ప్రాంతీయ ముఅల్లిమ్ బషీర్‌గారు ఈ విధముగా తెల్పిరి. సెరాబూ జమాఅత్‌లో చందా తహ్రీకే జదీద్‌ను గూర్చి అక్కడి జమాఅత్ సభ్యులకు తెలియపర్చడం జరిగింది. ఆ సమయంలో ఒక బాలుడు 9 లేదా 10 సంవత్సరాల వయస్సును కల్గి యుండవచ్చును. అతడు తన తలపై వంట చెరుకు కట్టను తీసుకవచ్చెను. ఈ కర్రలను మీరు నా నుండి కొనుగోలు చేసి ఆ డబ్బును నా వైపు నుండి తహ్రీకే జదీద్ చందాగా చెల్లించగలరు అని కోరిరి. అందుకు ఆ ముఅల్లిమ్ గారు ఆ బాలుడి నుండి వంట చెరుకును కొనుగోలు చేసి అందుకు తగిన నగదును చందా రసీద్ ఇచ్చివేసిరి. ఆ తరువాత ఆ వంట చెరుకును కూడ ముఅల్లిమ్ గారు తిరిగి ఇచ్చివేసిరి.

అల్లాహ్ తాలా వారి సంపదలలో, వారి సంఖ్యలో చాలా శుభములు అనుగ్రహించుగాకా!. ఇలాంటి త్యాగ స్ఫూర్తి ఇక్కడి పిల్లలలో ఉండకపోవచ్చును. కూలిపని చేసి, లేదా కష్టపడి, లేదా అడివికి వెళ్లి వంట చెరుకును తీసుకవచ్చి వాటి ద్వారా చందాలు చెల్లించాలనే ఆలోచనలు ఇక్కడి వారికి తెలియవు. ఇక్కడి వారి పరిస్థితి చాలా మేరుగుగా ఉంది. ఇక్కడి వారు కూడ చాలా ఆశ్చర్యకరమైన ఉదాహరణలను త్యాగాలను కూడ ప్రదర్శిస్తుంటారు. కొందరు బాలబాలకిలు తాము దాచుకున్న నగదునంతయు చందాల కోసం ఇస్తుంటారు. మరి కొందరు తమకు కావలసిన వస్తువులను కొనుగోలు చేయుటకు నగదును దాచుకుని చందాలను గూర్చి ప్రోత్సహించగా వారు ఆ నగదును చందాలో చెల్లిస్తుంటారు. మొత్తానికి వివిధ ప్రాంతాలలోని ప్రజలు వారి వారి స్వచ్ఛతను , విధేయతను వివిధ రకాలుగా ప్రదర్శిస్తుంటారు. అల్లాహ్ తాలా వారి స్వచ్ఛతను స్వీకరించుగాకా!.

ఇప్పుడు నేను కొన్ని వివరములు తెలుపుతాను. అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌నకు త్యాగములు సమర్పించు అనుగ్రహము కలిగించెను. అల్లాహ్ తఆలా సహాయ సహకారాలు లేనిదే ఇటువంటి త్యాగములు సమర్పించుట అసాధ్యము. మనస్సును అల్లాహ్ తాలాయే మార్చును. ప్రపంచములో వివిధ దేశాలలో ఉన్న అహ్మదీయుల హృదయములలో పెద్దలు, పిల్లలు అందరి హృదయాలలో అల్లాహ్ తఆలాయే ఆలోచన కలిపించును. ఇదే విషయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు నిదర్శనమని వివేక వంతులు గుర్తించాలి. మొత్తానికి నేను ముందగా తెల్పినట్లు కొన్ని వివరాలు తెలుపుదును.

అల్లాహ్ తఆలా కృపానుసారము తహ్రీకె జదీద్ 85వ సంవత్సరం అక్టోబర్ 31న ముగిసి 86వ సంవత్సరము ప్రారంభమైనది. ఈ సంవత్సరం తహ్రీకె జదీద్ ఆర్థిక సంవత్సరములో 13.6 మిలియన్ పౌండ్ల త్యాగము చేయు అనుగ్రహము లభించెను. ఈ వసూలు గత సంవత్సరం వసూలు కంటే 8 లక్షల 2 వేల పౌండ్లు అధికం. ఈ సంవత్సరము పాకిస్తాన్ రూపాయి విలువ చాలా పడిపోయింది. రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు చాలా ధారుణంగా ఉన్నాయి. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!. పాకిస్తానీయుల కొరకు దుఆ చేయగలరు. అక్కడ ఉన్నటువంటి అహ్మదీయులపై అల్లాహ్ తాలా తన అనుగ్రహాన్ని చూపుగాకా!. అందువలన వారి స్థానం స్థిరంగా లేకుండెను. ఇప్పుడు పూర్తి తరహా ప్రథమ స్థానం జర్మనీ పొందెను. ద్వితీయ స్థానములో పాకిస్తాన్ వుంది. అనంతరం ఇంగ్లాండ్. గతములో నేను పాకిస్తాన్‌ను మినహాయించే వాడిని. మొదటి స్థానము వారికుండేది. పాకిస్తాన్‌ను విడదీసి ఇతర దేశముల స్థానములను చెప్పేవాడిని. ఇప్పుడు దాని స్థానము ద్వితీయ స్థానమైనను ఇప్పుడు పది దేశముల వివరములు ఇప్పటికి కూడ ప్రస్తావింతును. (1) జర్మని ప్రథమ, (2) పాకిస్తాన్ ద్వితీయ, పాకిస్తాన్ తర్వాత (2) ద్వితీయ ఇంగ్లాండ్, (3) అమెరికా, (4) కెనడా, (5) భారత్, (6) మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, (7) ఇండోనేషియా, (8) ఆస్ట్రేలియా, (9) ఘానా, (10) మరల మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్.

పాకిస్తాన్‌తో సహా ప్రపంచములోని ఇతర దేశములలో కూడ పరిస్థితులు ఎంతో సంక్షోభంగా మారినప్పటికి అల్లాహ్ తఆలా కృపానుసారము చందా పెరిగినది. స్థానిక కరెన్సీ ప్రకారము చందా పెంచుటలో మొదటి మూడు దేశములు ఇట్లున్నవి. (1) మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్‌తో పాటు (2) రెండవ స్థానములో భారత్ వుంది. ఇక్కడ చందా శాతంలో పెంపు ఏర్పడినది. ఒక్కొక్కరిగా కాకపోయిన 100 మంది దృష్ట్యా పెంపు జరిగింది. అనంతరం కెనడా, జర్మనీ, ఇంగ్లాండ్, ఘానా, పాకిస్తాన్, ఇండోనేషియా, అమెరికా, ఆస్ట్రేలియా.

వ్యక్తిగతంగా చందా పెరిగిన దేశాలు ఈ విధముగా గలవు: స్విర్జర్ లాండ్ మొదటి స్థానంలో, అమెరికా రెండవ స్థానంలో, సింగాపూర్, బ్రిటన్, స్వీడన్‌ఆ తరువాత ఇతర దేశాలు గలవు.

ఆఫ్రికాలో సామూహికముగా పెరిగిన చందా దారుల జమాఅత్‌లు ఈ విధముగా గలవు. ఘానా మొదటి స్థానంలో, నైజీరియా, బుకీనా ఫాసూ, తంజానీయ, గేంబియా, బెనీన్ లు గలవు.

చందాదారుల సంఖ్య పెంచాలని గత కొన్ని సంవత్సరముల నుండి చెప్తున్నాను. ఇందుకు నగదు కంటే ఎక్కువ చందాదారులను చేర్చాలని టార్గెట్ విధించబడెను. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇప్పటి వరకు పాల్గొను వారి సంఖ్య 18 లక్షల 27 వేల కంటే ఎక్కువే వుంది. ఒక లక్ష 12 వేల మంది ప్రస్తుత సంవత్సరములో చేరినారు. నూతన చందాదారులను పెంచుటలో చెప్పుకోదగ్గ పెద్ద జమాఅతులు ఆఫ్రికాలో ఈ విధముగా గలవు. నైజీరియా, సెరిలేవన్, నైజీరియా, కేమురోన్, బెనీన్, సెనిగాల్, ఘని బసావు, అయివరి కోస్ట్, తంజానీయ, ఘని కనాకరీ తదితర దేశాలు గలవు. పెద్ద జమాఅత్‌లలో బంగ్లా దేశ్, కెనడా, మలైషియా, భారత్, ఇండోనేషియా, జర్మని, ఇంగ్లాండ్, అమెరికా, ఆస్ట్రేలియా.

కేంద్ర రికార్డుల ప్రకారము దఫ్తరె అవ్వల్ చందాదారుల ఖాతాలన్ని అనగా 5927 మందిలో అల్లాహ్ తఆలా కృపానుసారము సజీవంగా వున్న 36 మంది తమ చందాలను స్వయంగా చెల్లిస్తున్నారు. మృతి చెందిన మిగతా చందాదారల ఖాతాలను వారి వారసులు, జమాఅత్ విధేయులు చెల్లిస్తున్నారు.

జర్మని మొదటి స్థానంలో ఉంది కావున ఆ దేశ మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. మొదటి స్థానంలో రోడర్ మార్క్, రెండవ స్థానంలో నెవైస్, మూడవ స్థానంలో పిన్నే బర్గ్, నాల్గవ స్థానంలో మహ్దీ ఆబాద్, ఐదవ స్థానంలో నీదా, ఆరవ స్థానంలో ఓస్నా బర్క్, ఏడవ స్థానంలో కేయిల్, ఎనిమిదో స్థానంలో ఫ్లోరీజయమ్, తొమ్మిదో స్థానంలో వైన్ గార్టన్, 10వ స్థానంలో కోలోన్‌లు గలవు. అదే విధముగా మొదటి పది జిల్లాలు ఇలా గలవు. హంబర్గ్, ఫ్రేంక్‌ఫార్ట్, గ్రేస్ గిరావ్, మోర్‌ఫెల్డన్, డిస్టన్‌బాగ్, వేజ్‌బాదన్, రేడ్ స్టాడ్ట్,

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

డామ్ స్టాండిట్, మన్ హాయిమ్, రోసల్జ్ హాయిమ్.

పాకిస్తాన్‌లో తహ్‌రీకే జదీద్ చందాల త్యాగములలో మొదటి స్థానంలో లాహెూర్, రబ్వా, కరాచి లు గలవు. జిల్లా స్థాయిలో చూసినచో ఇస్లామాబాద్, సియాల్ కోట్, ఫైసలాబాద్, గుజ్రన్ వాలా, ఉమర్ కోట్, హైదరాబాద్, మీర్ పూర్ ఖాస్, ఖసూర్, టోబా టీక్ సింగ్, మీరా పూర్ స్వతంత్ర కశ్మీర్ లు గలవు. చందాలు వసూలు దృష్ట్యా పాకిస్తాన్‌లో ని మొదటి 10 నగర జమాఅత్‌లు ఈ విధముగా గలవు. డిఫెన్స్ లాహెూర్, టౌవున్ షిప్ లాహెూర్, కెంట్ రావల్‌పిండి, రవాల్ పిండి నగరం, ముల్తాన్, కరాచీ, దిల్లి గేట్ లాహెూర్, కోయిటా, పేషావర్, బహవల్ నగర్,

పాకిస్తాన్‌లోని చిన్న జమాఅత్‌లలో మొదటి 5 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. వాకెనెట్, సాబన్ దస్తి, ఖోఖర్ ఘర్బి, చాక్‌నై పనియార్, చౌండా,

బ్రిటన్‌లోని మొదటి 5 రీజన్‌జమాఅత్‌లు ఈ విధముగా గలవు. బైతుల్ ఫుతూహ్ రీజన్, మస్జిద్ ఫజల్ రీజన్, మిడ్‌లాండ్ రీజన్, బైతుల్ ఎహ్‌సాన్ రీజన్, ఇస్లామాబాద్ రీజన్. వసూలు రీత్య మొదటి 10 జమాఅత్‌లు ఇలా గలవు. మస్జిద్ ఫజల్, వేస్టర్ పార్క్, ఇస్లామాబాద్, ఆల్డార్ షాట్ పట్ని, న్యూ మోల్డన్, జలంగమ్, బర్మింగం వేస్ట్, గ్లాసుగ్లో, సికింతారప్, చిన్న జమాఅత్‌లలో స్వాంజి, స్పేయిన్ వేలి, కేథులే, నార్త్ వేలీజ్, నార్త్ హేమోపెటన్,

అమెరికాలోని మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. సిల్వర్‌సుప్రింగర్, లాస్ ఎంజీల్, సెలికోన్ వెలీ, సియాటల్, సెంట్రల్ వర్జానీయా, డ్రాయిట్ షికాగో, ఓష్ కోష్, హెవోస్టన్, జార్జియా, సౌత్ వర్జానియాలు గలవు.

కెనాడాలోని పెద్ద జమాఅత్‌లు ఈ విధముగా గలవు. వాన్, కెలిగిరి, పీస్ విలేజ్, వెంకోర్, మిసెస్ సాగా, స్కాటోన్, చిన్నజమాఅత్‌లు ఈ విధముగా గలవు. ఎడ్‌మింటన్ వెస్ట్, దర్హం, బ్రేడ్‌ఫోర్డ్, హెమెల్టన్, ఆట్వా వెస్ట్.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. త్యాగము చేయుటలో ఇండియా మొదటి పది జమాఅతులు ఇట్లు గలవు. (1) కరులాయి, (2) ఖాదియాన్, (3) పత్తపిరియం, (4) హైద్రాబాద్, (5) కోయంబత్తూర్, (6) పైంగాడి, (7) బెంగళూరు, (8) కాలికట్, (9) కోల్కత్త, (10) యాద్‌గీర్.

మొదటి పది రాష్ట్రములు. (1) కేరళ, (2) కర్ణాటక్, (3) తమిళనాడు, (4) తెలంగాణ, (5) జమ్ముకశ్మీర్, (6) ఒడిశా, (7) పంజాబ్, (8) బంగాల్, (9) ఢిల్లీ, (10) ఉత్తర ప్రదేశ్.

రాజకీయ, ఆర్థిక పరంగా కశ్మీర్ పరిస్థితులు కూడ చాలా ఆందోళనకరంగా వున్నవి. జమాఅతులు ఇక్కడ కూడ చాలా త్యాగములు సమర్పించినవి.

ఆస్ట్రేలియాకు చెందిన జమాఅత్‌లు ఈ విధముగా గలవు. కాసల్ హిల్, మల్‌బరన్ బెర్‌విక్, మల్బరన్ లాంగ్ వారిన్, ఆక్ట్ కెంబ్రా, మర్సాడన్ పార్క్, ఎడ్‌లాయిడ్ సౌత్, పేన్ రథ్, మౌంట్‌డ్రైవట్, పిరా మాటా, ఎడ్‌లాండ్ వెస్ట్‌లు గలవు.

త్యాగము చేయు వీరందరి కుటుంబము, ధనములో అల్లాహ్ తఆలా అనన్య శుభములు కలిగించుగాక!

☆☆☆

(2వ పేజి తరువాత) మరల వారు కొన్ని భవిష్యవాణీలను గూర్చి సంక్షిప్తముగా ప్రస్తావించిరి. ఉదా॥ "అతడు మూడును నాలుగు చేయును" దీని అర్థం ఏమిటని పదే, పదే జనులు నన్ను ప్రశ్నించేవారు. ఇదే విధముగా 'సోమవారము, శుభప్రద సోమవారము'. ఈ రెండు విషయములను వారిట్లు వివరించిరి. మూడును నాలుగు చేయునను భవిష్యవాణి గురించి ముగ్గురు కుమారులను నలుగురు కుమారులుగా చేయునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భావించిరి. ఒకవేళ ఈ అర్థంనే తీసుకున్నచో నలుగురు కుమారుల వలన ఈ భవిష్యవాణి పూర్తి కాబడును. కావున నా ముందు మిర్జా సుల్తాన్ అహ్మద్, మిర్జా ఫజల్ అహ్మద్, మరియు మిర్జా బషీర్ అహ్మద్ ప్రథముడు, నాలుగవ కుమారున్ని నేను. నా తరువాత కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నకు మరో ముగ్గురు కుమారులు జన్మించిరి. ఈ విధముగా కూడ నేను ముగ్గురిని నలుగురిగా చేసినవాడినవుతాను. అంతేగాక నా ఖిలాఫత్ కాలంలో మిర్జా సుల్తాన్ అహ్మద్ గారు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరు భాగ్యమును పొందిరి. ఈ విధముగా కూడ నేను ముగ్గురిని నాలుగురిగా చేసినవాడినవుతాను. సంతానం ప్రకారము పరిశీలించిన ఇందులో కూడ మూడు విధాలుగా మూడును నాలుగుగా చేసిన వాడినవుతాను, కాని అల్లాహ్ తఆలా నా ఆలోచనను మరోవైపు కూడ మరల్చెను. అతడు ముగ్గురు కుమారులను నలుగురిగా చేయునని భవిష్యవాణిలో లేదు. దైవవాణిలో కేవలం మూడును నాలుగు చేయునని మాత్రమే యున్నది. నా దృష్టిలో ఇందులో నా జనన తేదీ తెలుపబడెను. ఈ ముస్లిహ్ మౌవూద్ భవిష్యవాణి 1886 సం॥ ఆరంభములో అందెను. కాని నేను 1889లో జన్మించినాను. కావున మూడును నాలుగు చేయునను భవిష్యవాణిలో అతను నాలుగవ సం॥లో జన్మించునని వార్త అందించబడెను. కావున అలాగే జరిగెను. సోమవారము శుభప్రదమైన సోమవారము అని చెప్పిన దానికి మరో అర్థము ఈవిధముగా కూడ కాగలదు. నా దృష్టిలో దీని స్పష్టమైన వివరణ ఏమనగా సోమవారము వారములోని మూడవ రోజు అగును. రెండవ వైపు ప్రవక్తల, వారి ఉత్తరాధికారుల కాలము ఒక్కొక్క ప్రత్యేకతను కల్గి యుండును. ఏవిధముగానైతే ప్రవక్తల కాలం వారి జీవితంలో ఒక ప్రాముఖ్యతను కల్గిఉండునో, అదే విధముగా ఖలీఫాల కాలము కూడ ఒక ప్రత్యేకతను కల్గియుండును. ఈ కోణంలో పరిశీలించి చూసినచో, మొదటి కాలము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిది. రెండవ కాలము హజ్రత్ మౌలాన హకీం నూరొద్దిన్ (రజి) ప్రథమ ఖలీఫా గారిది. మూడవ కాలము నాది. మరో దైవవాణి కూడ దీనిని సమర్థించుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)నకు 'ఫజ్లె ఉమర్" అను మరో దైవవాణి అందెను. హజ్రత్ ఉమర్ (రజి) కూడ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నుండి మూడవ స్థానములో ఖలీఫాగా యుండిరి. కావున సోమవారము, శుభప్రదమైన సోమవారము అనగా అహ్మదియ్య చరిత్రలో ఆ వాగ్దత్త కాలపు ఉదాహరణ సోమవారమునకు పోలినట్లు ఉండును. అనగా ఈ సంస్థలో ధర్మసేవ కొరకు అల్లాహ్ తఆలా తరపున నిలుపబడిన వారిలో అతడు మూడవ స్థానంలో యుండును. ఫజ్లె ఉమర్ దైవవాణి నామములో కూడ ఇదే సంజ్ఞ గలదు. ఈ విధముగా దైవ వాక్యములోని يفسره بعضه بعضا కొన్ని వాక్యములు మరో వాక్యములను విశదీకరించును ప్రకారము ఫజ్లె ఉమర్ పదము సోమవారము పవిత్ర సోమవారమును విశదీకరించెను. కాని ఈ భవిష్యవాణి ద్వార ఇస్లాంనకు మరో శుభసంకేతమును అందించడం జరిగినది. అల్లాహ్ తఆలా సోమవారమును శుభప్రదమైన సోమవారముగా తీసుకొచ్చుననే మరో సంకేతము కూడ ఇందులో గలదు. ఈ కార్యము నా శక్తిసామర్థ్యాలకు అతీతమైనది. నేను ప్రణాళిక బద్ధంగా, ఉద్ధేశపూర్వకంగా దీనిని ప్రారంభించినానని ఈ కార్యమును తిలకించినవారిలో ఏ

ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

SUFI AHMAD Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

ఒక్కరు కూడ సాక్ష్యమివ్వలేరు. అనగా తహ్రీకె జదీద్ ప్రారంభోత్సవము. ప్రభుత్వ ఒక అడుగు అనగా జమాఅత్‌నకు వ్యతిరేకంగా కొన్ని కఠిన చర్యలు తీసుకునే ప్రణాళికలు రూపొందించినందున మరియు ఎహ్రార్ల వ్యతిరేక చర్యల వలన1934 సం॥లో దైవాదేశము మేరకు ఈ కార్యము ప్రారంభించబడెను. ఈ ఉద్యమ ఆలోచనను అల్లాహ్ తఆలా నా హృదయములో వేసెను. ఈ ఉద్యమమునకు మొదటి విడతగా నేను పది సం॥లు నిర్ణయించితిని. ప్రతి మానవుడు త్యాగము చేయును, త్యాగము చేసిన తరువాత అతనిపై పండుగ రోజు వచ్చును. ఉదా॥ రమజాన్ ఉపవాసముల తరువాత పండుగ రోజు వచ్చును. ఆ విధముగా మన 10 సంవత్సరముల కాలము పూర్తి అయినచో, దాని తదుపరి సంవత్సరము పండగ సంవత్సరము అగును. కావున 1944వ సంవత్సరములో తహ్రీకే జదీద్‌వి 10 సంవత్సరములు ముగిసినవి. పండుగ కోణంలో చూసినచో తహ్రీకె జదీద్ మొదటి పది సం॥ల తరువాత 11వ సం॥ పండుగ సం॥1945 సం॥ అగును. ఆశ్చర్యకరమైన విషయం ఏమనగా ఈ పండుగ సం॥ సోమవారము నుండి ప్రారంభమగును. సోమవారము శుభప్రధతకు చిహ్నంగా గుర్తించబడును.

(సేకరణ: ఖుత్బాతే మహమూద్, సంపుటి 25, పుట 49-63, జుమా ప్రసంగం 28 జనవరి 1944)

అల్లాహ్ తఆలా ఈ పదములలో ఇట్లు వార్తనందించెను. ఒక కాలములో ఇస్లాం అతి బలహీన స్థితికి చేరుకోగా దాని ప్రచారము కొరకు అతి ముఖ్యమైన ఒక ప్రచార సంస్థకు పునాది వేయబడును. దాని మొదటి విడత విజయవంతముగా పూర్తి అయినప్పుడు అది జమాఅత్ కొరకు శుభప్రదమైన సమయమగును. నేటి పరిస్థితులను బట్టి చూసినచో తహ్రీకే జదీద్ వలన ప్రపంచములోని దేశములన్నింటిలో ఎక్కడెక్కడనైతే అహ్మదియ్యత్‌ను స్థాపించవచ్చునో అక్కడక్కడ స్థాపించి చూపించడం జరిగినది.

మరల హుజూర్ ఇట్లనిరి. సుదీర్ఘ దైవస్వప్నము వినిపించిన తరువాత తానే ముస్లెహ్ మౌవూద్‌నని హ్రజత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ (రజి) రెండవ ఖలీఫా గారు ప్రకటించుకొనిరి. దానిని గురించి హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఈదివ్యస్వప్నములో అల్లాహ్ తఆలా నానాలుకతో انا المسیح الموعود مثیلہ وخلیفتہ అను పదములను పలికించెను. ఈ విచిత్ర పదములు నా నాలుకతో ఎందుకు వెలువడినవని స్వప్నములోనే నాకు ఆశ్చర్యము కలిగెను. ఒకవేళ మేలుకువగా ఉన్నచో అప్పుడు ఇలాంటి విచిత్ర పదాలు నా గూర్చి ఎందుకు వెలువడినవని ఆశ్చర్యమునకు గురి కావచ్చును, కాని స్వప్నంలో కూడ నాకు ఆశ్చర్యము కల్గినది. ఈ దైవవాణి వినిన తరువాత కొందరు "మసీహ్ ఆత్మ " ప్రస్తావన హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) కరపత్రము 20 ఫిబ్రవరి 1886లో గలదని తెలిపిరి, అంతే గాకుండ రెండవ రోజు హ్రజత్ మౌలాన సర్వర్ షా గారు ఆ కరపత్రములో "అతడు ప్రపంచములో అడుగిడును. తన మసీహ్ ఆత్మ, సత్యమైన ఆత్మ శుభములతో అనేకులను వ్యాధుల నుండి పవిత్రము చేయును" అనే పదములున్నవి తెలిపిరి. నేను కూడ అనేక విగ్రహాలను పగలగొట్టుచున్నట్లు దివ్య స్వప్నంలో తిలకించినాను. నేనే స్వయంగా చాలా విగ్రహాలను పగలగొట్టినట్లు స్వప్నం చూచుటలో కూడ తన మసీహ్ ఆత్మ, పరిశుద్ధ ఆత్మ శుభములతో అనేకులను వ్యాధుల నుండి పవిత్రము చేయును" అనే భావమే కనిపించును. దైవత్వం గల ఆత్మను పరిశుద్ధ ఆత్మ అందురు. వారు ఇస్లాం ప్రచారమునకు పునాదులు వేసి ప్రపంచీకుల హృదయములను అన్యారాధన నుండి దైవారాధన వైపు మరల్చి పవిత్రము చేసిరి. నేను ఆ దివ్యస్వప్నములో చూసిన మూడవ విషయమేమనగా నేను పరుగెత్తుచున్నాను, ఒకవైపు నేను వేగంగా పరుగెత్తుచుండగా, మరోవైపు భూమి నా పాధముల క్రిందికి కుంచించు కొనుచున్నది.

వాగ్దత్త కుమారుని భవిష్యవాణిలో అతడు త్వర త్వరగా పెరుగునని గలదు. నేను స్వప్నములో ఇట్లు చూసితిని. నేను కొన్ని దేశాలకు వెళ్లినాను. అక్కడ మేము మా కార్యమును ముగించలేదు. అక్కడికి వెళ్లి కూడ నేను నా కర్యమును ముగించలేదు. ఇంకా ముందుకు వెళ్లడానికి సంకల్పించుచున్నాను. నేను స్వప్నములో ఇట్లన్నాను. "ఓ అబ్దె షకూర్ ! ఇంకా నేను ముందుకు వెళ్లెదను. ప్రయాణము నుండి తిరిగి వచ్చిన తరువాత నీవు దైవ ఏకత్వమును స్థాపించినావా? అన్యారాధనను అంతము చేసినావా ? ఇస్లాం మరియు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనను దృఢపరచినావా? నేను చూచెదను" అని అంటున్నాను. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అవతరించిన దైవవాణిలో ఇటు వైపు సంజ్ఞ గలదు. అనగా "అతడు భూ అంచుల వరకు ఖ్యాతి చెందును". అనగా ప్రచార కార్యములను ముందుకు కొనసాగించును. (సేకరణ: ఖుత్బాతే మహమూద్ సంపుటి25, పుట 71)

హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (రజి) కాలములో ఈ భవిష్యవాణి కూడ చాలా ఘనంగా పూర్తి అయినట్లు మనము చూచినాము. ఆ విధముగానే ముస్లెహ్ మౌవూద్ భవిష్యవాణిలో గల చాలా విషయములను పోలిన విషయములు ఈ సుదీర్ఘ స్వప్నములో వారికి చూపబడినవి.

మొత్తమునకు హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) సూచనతో భవిష్యవాణిలో పోలిన కొన్ని విషయాలను హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (రజి) ప్రస్తావించిరి. వారి కాలము నుండి ఇప్పటి వరకు ఈ భవిష్యవాణిలో గల విషయములు ఎలా పూర్తి గావించబడినవో సంక్షిప్తముగా ప్రస్తావింతును.

వారొక సంఘటన ఇట్లు తెలిపిరి. ప్రజలు నన్ను ఒక బాలుడిగానే భావించుచున్న సమయంలోనే అల్లాహ్ తాలా నన్ను ఖిలాఫత్‌పై అదిష్ఠించెను. దీనిని గూర్చి కూడ అతడు త్వరత్వరగా ఎదుగునని భవిష్యవాణిలో గలదు. మరల వారు ( ర.అ) మరొక సంఘటనను ప్రస్థావించిరి: ఒక సారి నేను నమాజ్ నిరీక్షణలో హ్రజత్ అమ్మాజాన్ (రజి) గదిలో తిరుగుచుండగా, ఆ గది మస్జిద్‌నకు అంటిపెట్టుకొని ఉన్నందున మస్జిద్ నుండి నాకు గట్టి గట్టిగా మాటలు వినిపించినవి. అందులో ఒకరైన షేక్ రహ్మతుల్లాహ్ గారి మాటను నేను గుర్తించితిని, వారే ఒక బాలుడిని ముందర నిలబెట్టి జమాఅత్‌ను నాశనం చేయుచున్నారని, ఒక బాలుని కొరకు ఒక ఉపద్రవంను లేవనెత్తుచున్నారని ఆవేదన పడుచుండగా ఆ బాలుడు ఎవరిని నేను ఆశ్చర్యపోయితిని. చివరికి నేను మస్జిద్‌లో ప్రవేశించి ఆ బాలుడు ఎవరని ఒక మిత్రుడిని అడుగగా, ఆ మిత్రుడు ముసి ముసి నవ్వులు నవ్వుచు ఆ బాలుడు మరెవరో కాదు, మీరే అని నాకు తెలిపెను. అతడు త్వర త్వరగా పెరుగునను హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ) దైవవాణిని వ్యతిరేకుల ఈ మాట బలపరచుచున్నది. దేవుడు నన్ను ఎంత త్వరగా పెద్దవాడిని చేసినాడనగా శత్రువు ఆశ్చర్యచకితుడైనాడు. కొన్ని నెలల క్రితం నన్ను ఒక బాలుడిగా పరిగణించే వారు కొన్ని నెలల తరువాత నేను చాలా తెలివిగల మేధావినని దూషించడం మొదలు పెట్టి, పూర్తిగా విరుద్ధులైరి. అనగా బాల్యములోనే అల్లాహ్ తఆలా నా చేతులతో సంస్థలో పీడనమునకు పాల్పడిన వారిని అదిమివేసెను. ప్రజలు నన్ను ఒక బాలునిగా పరిగణించు చున్నప్పటికి, వాస్తవానికి నేను ఒక బాలుడినే అయినప్పటికి, అల్లాహ్ తాలా 25 సంవత్సరముల వయస్సులోనే నాకు ఒక సామ్రాజ్యంను అప్పగించెను. ఆ సామ్రాజ్యం ప్రాపంచికమైనది కాకుండ ఆధ్యాత్మికమైన సామ్రాజ్యం. ప్రాపంచిక సామ్రాజ్యంలో ఒక చక్రవర్తి వద్ద ఖడ్గం ఉంటుంది, బలం ఉంటుంది. సైన్యం ఉంటుంది, సేవకులు ఉంటారు. కారాగారాలు ఉంటాయి. సైన్యాధిపతులు ఉంటారు. భండాగారము ఉంటుంది. ఎవరినైన పట్టుకొని శిక్షించవచ్చును. కాని ఆధ్యాత్మిక సామ్రాజ్యంలో ఇష్టం వచ్చినవారు చేరుదురు, ఇష్టం లేని వారు బయటికి వెళ్ళిపోవుదురు. బలప్రయోగం అనేది ఏమి ఉండదు. అంతేగాకా ఆ ఆధ్యాత్మిక సామ్రాజ్యాన్ని కూడ భండాగారంలో ధనము లేని సమయంలో కేవలం కొన్ని అణాలు మాత్రమే ఉండి, వేల రూపాయల

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 12 DEC 2019 Issue No. 50.

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

అప్పులతో సతమతమవుచున్న సమయంలో నాకు అప్పగించెను, మరియు జమాఅత్ భాధ్యతలు గల వ్యక్తులందరు సమారుగా నన్ను వ్యతిరేకించుచున్న సమయంలో అల్లాహ్ తాలా నన్ను ఆ సామ్రాజ్యనికి అధిపతిని చేసెను. వారిలో ఒకరు మదర్సా, హైస్కూల్ వైపు సంజ్ఞ చేస్తు మేము వెళ్ళిపోవుచున్నాము, త్వరలో ఈ భవనాలపై క్రైస్తవులు దాడులు చేసి ఆక్రమించుకొందురని వ్యంగస్త్రములు సంధించుచుండెను. ఒక 25 సంవత్సరముల యువకుడికి ప్రాపంచిక సామాగ్రి అంతయు వ్యతిరేకంగ నిలిచిన సమయర, భండాగారం , అనుభవజ్ఞులు లేని స్థితి, ప్రాంతమంత శత్రువుల ఆధీనంలో ఉండి వారి ఆస్థులు కొన్ని రోజులలోనే క్రైస్తవుల ఆక్రమణలో వెళ్ళునని వ్యతిరేకులు ఆనందపడుచున్న సమయం, ఏవరైతే అధికారం పుచ్చుకుందురో వారు రోజు, రోజుకు క్షీణదశకు చేరుకొనునని, కనుమరుగు అవునని, అపజయాన్ని, అవమానంను చవిచూచునని భావించుచు శత్రువులు ఆనందపడుచున్న సమయాన్ని చూసినచో ఆ జాతిప్రజల స్థితిగతులు ఏ విధముగా ఉండునో ఒక సాధారణ వ్యక్తి కూడ సులువుగా అంచన వేసుకోగలడు. కాని ఆ రోజు పోయినది, ఈ రోజు వచ్చినది. అందరు చూస్తునే ఉన్నారు. జమఅత్ నాకు అప్పగించినప్పుడు జమాఅత్ సంఖ్య ఎంత యున్నదో అందరికి తెలియును. నేడు అల్లాహ్ తఆలా దయతో వందలాది రెట్లు అధికమైనది. ఏ ఏ దేశములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము చేరియుండెనో అంత కంటే ఎన్నో రెట్లు అధిక దేశాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నామము నేడు చేరినది. ఏ భండాగారంలో కేవలం కొన్ని అణాలు మాత్రమే మిగిలి ఉండెనో ఆ భండాగారంలోనే నేడు లక్షల రూపాయలు ఉన్నాయి. ఒకవేళ నేను ఈ రోజే మరణించిన కూడ కొన్ని లక్షల రూపాయలను నేను వదలి వెళ్ళెదను. ఈ పరంపర సహాయం కొరకు నేను పొందిన పుస్తకాల కన్న ఎన్నో రేట్లు అధికంగా పుస్తకాల సంపధను వీడి వెళ్ళెదను. అంతేగాక అల్లాహ్ తాలా నన్ను ఖిలాఫత్‌పై అధిష్ఠించనప్పుడు గల విజ్ఞానం కన్న ఎన్నో రెట్లు అధికమైన విజ్ఞాన సంపదను వీడి వెళ్ళెదను. "అతడు త్వర త్వరగా పెరుగను, దేవుని నీడ అతనిపై యుండునను" అల్లాహ్ తఆలా వాక్యము, ఆ భవిష్యవాణి చాలా గొప్పగా పూర్తి అయినది. బద్ధ శత్రువు కూడ దీనిని నిరాకరించలేడు.

నేను ఆరంభములో పంక్తులను తెలిపినట్లు ఇది కేవలం భవిష్యవాణి కాదు, చాలా గొప్ప నిదర్శనమని, చాలా ప్రాముఖ్యత గలదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ భవిష్యవాణిని గూర్చి భావించిరి. ఈ భవిష్యవాణి ప్రకారము బాలుడు 9 సం॥లలోపు జన్మించవలసి యుండెను. 9 సం॥ల వరకు తాను జీవింతుననే నమ్మకము లేదని, ఈ కాలములో బాలుడు జన్మించడం ప్రక్కకు పెట్టిన సంతానము కలుగునని పూర్తి నమ్మకముతో చెప్పలేని స్థితిలో కేవలం బాలుడు మాత్రమే జన్మించడం కాదు, ఇస్లాం గొప్పతనము, వైభవమునకు కూడ ఆ బాలుడు కారణమగుననే భవిష్యవాణి అందెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)పై శత్రువు నలు వైపుల నుండి దాడులు చేసిన ఆ కాలమెలా యుండునో ఒక్కసారి ఆలోచించుమము. ఎందుకనగా వారు (అ) దైవవాణిని ప్రకటించిరి. నాకు దైవవాణి అందుచున్నదని తెలిపిరి. సంస్కర్తననే ప్రకటన, అవతార పురుషుడిననే ప్రకటన వారింక చేయనే లేదు. ఆనాడు కేవలం గొప్ప లక్షణాలతో కూడిన ఒక బాలునిని గూర్చిన భవిష్యవాణి మాత్రమే వారు ప్రకటించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒకరి ఉప అధికారి ఖ్యాతి చెందినచో అతని అధికారి కూడ ఖ్యాతి చెందును. అల్లాహ్ తఆలా భవిష్యవాణిలో అతడు భూ అంచుల వరకు ఖ్యాతి చెందునని తెలిపినప్పుడు అతని ద్వారా హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము కూడ భూ అంచుల వరకు చేరునని దీని భావము. భవిష్యవాణి ఎంత స్పష్టముగా యున్నదో చూడుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కాలంలో ఒక ప్రాముఖ్యతతో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము అఫ్ఘానిస్తాన్‌లో చేరెను. ఆ ప్రాముఖ్యత ఏమిటనగా అక్కడ ఇద్దరు అమరత్వంను పొందిరి. ఆ విధముగా ఆ దేశములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశము చేరినది. అదే విధముగా ఇతర దేశాలలో కేవలం నామమాత్రముగానే సందేశమందెను. వ్యతిరేకుల వలన సందేశము చేరి ఉండవచ్చును, మరి కొన్ని దేశాల ప్రజలకు ఏదో ఒక విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలు చేజిక్కడం వలన వారు ఆ రచనలను ఇతరులకు చూపించడం వలన సందేశము చేరినది. అంతేకాని ప్రత్యేకంగా ఏ దేశంలో ఒక జమాఅత్ ఏర్పడలేదు. ఖ్వాజా కమాలొద్దిన్ గారు ఇంగ్లాండ్ వెళ్ళిరి, కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, మరియు జమాఅత్ నామమును ఏమాత్రము ఉచ్చరించెవాడు కాదు, అక్కడి పరిస్థితులు విషమంగా ఉన్నాయని, అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నామమును ప్రస్థావించకూడదని అనేవారు. అందుకే ఇంగ్లాండ్‌లో ఏవరిదైన పేరు ప్రఖ్యాతి గాంచినచో అది కేవలం కమాలొద్దిన్ గారి నామమేగాని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నామముగాని, జమాఅత్ నామముగాని కాదు. కాని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ను అల్లాహ్ తఆలా ఖలీఫాగా అధిష్ఠించబడిన తరువాత అల్లాహ్ తఆలా దయతో స్మాత్రా, జావా, స్రీట్ సెటెల్మెంట్, చైనా, మారిషస్, ఆఫ్రీకా ఇతర దేశములు, ఈజిప్టు, పాలస్తీనా, ఈరాన్, ఇతర అరబ్ దేశములకు, యూరప్‌లోని చాలా దేశములలో అహ్మదియ్య సంస్థ వ్యాపించినది. కొన్ని ప్రాంతాలలో హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) గారి కాలంలోనే జమాఅత్ సభ్యుల సంఖ్య వేలకు చేరుకున్నది. అంతేగాక ఆఫ్రికా దేశాలలో లక్షలకు సంఖ్యకు చేరుకున్నది. అంతేగాక ఈ భవిష్యవాణిలో అతడు బాహ్యాంతర విద్యలతో పరిపూర్ణుడగునని తెలుపబడెను. దీనిని గూర్చి హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర.అ) ఈ విధముగా తెల్పిరి: నాకు వాగ్దానములు చేయుట ఇష్టముండదు, కాని ఈ కాలంలో తలెత్తుతున్న ఇస్లామియా సమస్యలకు ఉన్నతమైన, ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపునటు వంటి ఆంశాలను అల్లాహ్ తాలా కేవలం నా కలం ద్వార, నా విజ్ఞానం ద్వారనే బహిర్గత పర్చాడు, ఒకవేళ ఆ ఆంశాలతో కూడిన రచనలను అన్నింటిని ప్రక్కన పెట్టినచో ప్రపంచములో ఇస్లాం ప్రచారంను మనము చేయలేమను సత్యమును ఎవరు కూడ దాచలేరనునది కూడ వాస్తవమే, పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ కాలపు ప్రజలకు అర్ధంకాని ఎన్నో విషయాలు గలవు. ఎప్పటివరకైతే ఆ విషయాలను ఇతర సూక్తుల ద్వార విషదీకరించబడవో అప్పటి వరకు అవి అర్ధం కావు. ఆ సమస్యలన్నింటికి నా ద్వారనే పరిష్కారాన్ని చూపించడం కూడ ఇది అల్లాహ్ తాలా అనుగ్రహమే, నేటి కాలంలో ఇస్లాం చాలా బలహీనమైన స్థితిలో, క్లిష్ట పరిస్థితులలో ముందుకు కొనసాగుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అల్లాహ్ తాలా మరల ఇస్లాం పునరుద్దరణకు శ్రీకారం చుట్టెను. కాని నేడు చేస్తున్నట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమయంలో అనాగరిక దాడులు చేయలేదు. అందుకే అల్లాహ్ తాలా ఆ భవిష్యవాణికి అనుగుణంగా ఈ కాలంలో పరిశుద్దాత్మ శుభములను తనలో కల్గిన మరియు బావ్యాంతర్గత విద్యలు కల్గిన ఒక వ్యక్తికి తన భోధనలను అందించుటకు సిద్ధపడెను. తద్వార హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంల విశదీకరణలతో మరియు పవిత్ర ఖుర్‌ఆన్ అదేశానుసారం శత్రువుల అనాగరిక దాడులను ఖడించి, ఇస్లాం రక్షణ భాధ్యతలను నెరవేర్చవచ్చును. కావున అల్లాహ్ తాలా తన భాధ్యతను నెరవేర్చెను. మరియు నా రచనలపై తన ఆమోద ముద్రను వేసెను. అల్లాహ్ తాలా ఆదేశించనంత వరకు నేను మౌనంను వహించాను, కాని నేడు నాకు తెలియపర్చడమే గాకుండ ప్రజలందరికి తెలియపర్చమని అల్లాహ్ తాలా నన్ను ఆదేశించినందున నేను ఆ భవిశ్యవాణి నాకు చెందినదే అని, దానికి అన్ని విధాలా నేనే అర్హుడినని ప్రకటించుమని అల్లాహ్ తఆలా నన్ను ఆదేశించడమే గాక తన దయతో ఈ భవిష్యవాణి సత్యమునకు నిదర్శనముగా పరిస్థితులను కల్పించెను.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz